నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శనివారం 24, ఫిబ్రవరి 2024 | 16 పేజీలు






వెళ్లొస్తాం అమ్మ దీవించమ్మ





వివరాలు 2లో..







# మేడారం జాతర... మహాద్భుతం

-ముక్కోటి భక్తులకు వరాలిచ్చిన వనదేవతలు
-తనివి తీరా మొక్కులు చెల్లించుకున్న కోట్లాదిమంది భక్తులు
-భక్తుల పుణ్యస్నానాలతో పులకరించిన జంపన్నవాగు
-గద్దెలపై కొలువు దీరిన సమ్మక్క, సారలమ్మ గోవిందరాజు, పగిడిద్దరాజు
వన దేవతలను దర్శించుకున్న కోటి మందికి పైగా భక్తులు
తల్లి ఆగమనం కోసం రెండున్నర కిలోమీటర్ల మేర ప్రత్యేక ముగ్గులతో ఆహ్వానం
సమ్మక్క పాదాలు తాకిన పుణ్యజలాలు
-విశ్రాంతి దశలో మేడారం కన్నెపెల్లి పూజారులు
-మొక్కులిచ్చి గమ్యస్థానాలకు భక్తులు తిరుగు ప్రయాణం
-నేడే వన దేవతలు వన ప్రవేశం

సమ్మక్క సన్నిధిలో ప్రముఖులు
వన దేవతల సన్నిధిలో ముఖ్యమంత్రి
మొక్కులు చెల్లించుకున్న సీఎం రేవంత్‌రెడ్డి
సమ్మక్క సారలమ్మలను దర్శించుకున్న గవర్నర్, కేంద్ర మంత్రి
ప్రత్యేక హెలికాప్టర్‌లో ప్రముఖుల రాక
ఆహ్వానం పలికిన మంత్రులు
సీతక్క, సుధీర్‌బాబు, సురేఖ
సీఎం వెంట మంత్రి పొంగులేటి
బంగారం మొక్కు సమర్పించుకున్న గవర్నర్, ముఖ్యమంత్రి

**మేడారం, ప్రభాతవార్త :** తెలంగాణ కుంభమేళాగా పేరుగాంచిన మేడారం జాతర మహాద్భుతంగా సాగుతోంది. గద్దెలపై కొలువుదీరిన సమ్మక్క, సారలమ్మ, గోవిందరాజు, పగిడిద్దరాజులను ముక్కోటి భక్తులు దర్శించుకుని మొక్కులు చెల్లించు కున్నారు. తల్లి ఆగ మనం కోసం రెండున్నర కిలోమీటర్ల మేర ప్రత్యేక ముగ్గులతో ఆహ్వానం పలికారు. శుక్రవారం వన దేవతలను సీఎం రేవంత్‌రెడ్డి, గవర్నర్ తమిళసై, కేంద్ర మంత్రి అర్జున్ ముండా, మంత్రులు సీతక్క, శ్రీధర్‌బాబు, కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాసరెడ్డి వంటి ప్రముఖులు దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

వెళ్లొస్తాం అమ్మ .. దీవించవమ్మ అని లక్షలాది మంది భక్తులు దేవతలకు మొక్కులు సమర్పించారు. ఈ నెల 21 నుండి ప్రారంభమైన మహాజాతరకు తల్లుల రాక కోసం

బెల్లం పాకం పోసి పొర్లు దండాలతో స్వాగతం



## రెండు గ్యారెంటీల అమలుకు చర్యలు

ఈ నెల ఆఖరి నుండి అమలు

గ్యాస్ సిలిండర్, ఉచిత విద్యుత్ ఇచ్చేందుకు నిర్ణయం

తాగునీటి సమస్య నివారణకు ప్రాధాన్యత

మిషన్ భగీరథ నీరు సక్రమ సరఫరాపై దృష్టి

ప్రభాతవార్త, సూర్యాపేట: రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీలలో భాగంగా రెండు గ్యారెంటీలను అధికారం చేపట్టగానే అమలు చేసింది. ఆ తరువాత మరో నాలుగు గ్యారెంటీల అమలుకు ప్రజా పాలన కార్యక్రమాన్ని నిర్వహించి దరఖాస్తులను స్వీకరించారు. వేల సంఖ్యలో దరఖాస్తులు వచ్చిన సంగతి తెలిసిందే. దరఖాస్తులన్ని ఆన్‌లైన్ చేసి విచారణ కూడా చేపట్టారు. ఇంటింటికి తిరిగి వివరాలను సేకరించారు.

2లో..

## భక్తులకు అసౌకర్యాలు జరగకుండా చూడాలి




కలెక్టర్ వెంకటరావు, ఎస్పీ రాహుల్ హెగ్డే

16లో..

మేళ్లచెరువు, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త: స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయప్రాంగణంలో శుక్రవారం జరిగిన మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల తిరునాళ్ల జాతర ఏర్పాట్ల సమీక్ష సదస్సులో జిల్లా కలెక్టర్ వెంకటరావు, ఎస్పీ రాహుల్ హెగ్డే మాట్లాడుతూ మార్చి 8నుంచి 5 రోజుల తిరునాళ్ల జాతరలో పాల్గొనే లక్షలాది మంది భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు జరగకుండా చూడాలని అన్నారు.

## రెండు గ్యారెంటీల అమలుకు చర్యలు

(మొదటి పేజీ తరువాయి..)

ఈ క్రమంలోనే మరో రెండు గ్యారెంటీలైన ఉచిత విద్యుత్ రూ.500లకే గ్యాస్ సిలిండర్ ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. తెల్ల రేషన్‌కార్డు కలిగి 200ల యూనిట్ల లోపు విద్యుత్ వాడుకున్న వారికి గృహజ్యోతి పథకాన్ని అమలు చేయనున్నారు. ఈ మేరకు రంగం సిద్ధం చేస్తుంది. ఈ నెల 22న హైద్రాబాద్ సచివాలయంలో ఉప ముఖ్యమంత్రి మల్లుభట్టి విక్రమార్క, ఆరు గ్యారెంటీల అమలు కోసం ఏర్పాటు చేసిన సబ్ కమిటీ సభ్యులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమక్షంలో సమీక్షించారు. ఈ రెండు పథకాలు అమలు విధి విధానాలపై చర్చించారు. రెండు, మూడు రోజుల్లో విధివిధానాలను ప్రకటించి ఈ నెల 29 నుండి అమలులోకి తెచ్చేలా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. మార్చి మొదటి వారంలో విద్యుత్ బిల్లుల రీడింగ్‌లు తీసి వినియోగదారులకు అందజేయనున్నారు. 200ల యూనిట్లలోపు విద్యుత్ వాడుకున్న వారికి జీరో బిల్లులు ఇవ్వాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. దీంతో అధికారులు చర్యలు చేపట్టారు. అంతేకాకుండా కావాలనే విద్యుత్‌ను కట్ చేస్తే సస్పెన్షన్ చేస్తామని ప్రభుత్వం స్పష్టం చేసింది. అకారణంగా విద్యుత్‌ను నిలిపివేసి ప్రభుత్వానికి చెడ్డ పేరు తెవద్దని ముఖ్యమంత్రి ఆదేశించడంతో క్షేత్రస్థాయిలో అధికారులు అప్రమత్తం అయ్యారు. పలు చోట్ల విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు సమాచారం అందడంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. విద్యుత్ సరఫరాలో అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యం వహించవద్దని ప్రభుత్వం ఆదేశించింది. ఈ క్రమంలోనే 200ల యూనిట్లలోపు విద్యుత్ వాడుకున్న వారికి మార్చి నెల నుండి విద్యుత్ బిల్లులు చెల్లించే అవసరం ఉండదు. అదేవిధంగా రూ.500లకే గ్యాస్ సిలిండర్‌ను అందించేందుకు గాను విధి విధానాలను రూపొందించే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు. అర్హులందరికి గ్యాస్ సిలిండర్ అందేలా చర్యలు తీసుకుంటున్నారు. రూ.500లకు గ్యాస్ సిలిండర్ అందించే విషయంలో లోపాలు ఉంటే అధిగమించేందుకు అధికారులతో చర్చించి నిర్ణయం తీసుకున్నారు. తెల్ల రేషన్‌కార్డు కలిగిన వారందరూ ఈ రెండు పథకాలను నిర్ణయించిన విధి విధానాల ప్రకారం పొందవచ్చు. ప్రజా పాలనలో వచ్చిన ధరఖాస్తుల్లో తప్పులు చోటు చేసుకుంటే సవరించేందుకు ప్రభుత్వం అవకాశం ఇచ్చింది. విద్యుత్ బిల్లుల కలెక్టర్ సెంటర్‌లు, సర్వీస్ సెంటర్‌లన్ని ఈ సవరణ ప్రక్రియ చేపట్టాలని ప్రభుత్వం ఆదేశించింది. ధరఖాస్తులు చేసుకోని వారు సైతం తిరిగి చేసుకునే అవకాశం కూడా కల్పిస్తూ ఈ ప్రక్రియ నిరంతరం కొనసాగించాలని ప్రభుత్వం ఆదేశించడంతో అధికారులు అదే పనిలో నిమగ్నమయ్యారు. ఎట్టకేలకు మరో రెండు గ్యారెంటీలు మార్చి మొదటి వారం నుండి పూర్తి స్థాయిలో అమలులోకి రానున్నాయి. ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలుపుకుంటుండడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అదేవిదంగా ఈ ఏడాది తీవ్ర వర్షాభావ పరిస్థితుల కారణంగా వర్షపాతం నమోదు తగ్గింది. ఫిబ్రవరి మాసంలోనే భూగర్భ నీటిమట్టం అడుగంటింది. బోర్లు, బావులు ఎండిపోతున్నాయి. చెరువులు, కుంటల్లో సైతం నీటిమట్టం తగ్గింది. గ్రామాల్లో నిర్మించిన మంచినీటి ట్యాంకులు నిండని పరిస్థితి నెలకొంది. దీంతో గ్రామాల్లో త్రాగునీటి సమస్యలు నెలకొంది. తాగునీటికి అధిక ప్రాధాన్యత కల్పించాలని, ఈ వేసవిలో నీటి ఎద్దడి తలెత్తకుండా కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. నగరాలు, పట్టణాలు, గ్రామాలు, ఆవాస గ్రామాలకు సైతం మంచినీరు అందేలా చూడాలని ప్రభుత్వం ఆదేశించింది. అధికారులు కార్యాచరణ ప్రణాళికను రూపొందించే పనిలో నిమగ్నమయ్యారు. పనిచేయని బోర్లు మరమ్మత్తులు చేపట్టాలని ఆదేశించారు. నిరుపయోగంగా ఉన్న నీటి వనరులు అన్నింటిని పునఃరుద్ధరించే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు. మిషన్ భగీరథ నీరు పూర్తి స్థాయిలో గ్రామాలకు సక్రమంగా సరఫరా కావడం లేదు. దీంతో అధికారులు ఎక్కడ లోపాలు ఉన్నాయో సవరించే పనిలో నిమగ్నమయ్యారు.

అధిక గ్రామాల్లో మిషన్ భగీరథ పథకం కింద నిర్మించిన ట్యాంకులకు నీరు అందడం లేదు. తరుచుగా పైపులైన్‌లు లీక్ అవ్వడంతో నీరు వృధాగా పోతుంది. ఈ క్రమంలోనే మిషన్ భగీరథ నీటి సక్రమ సరఫరాపై అధికారులు దృష్టి సారించాలని ప్రభుత్వం ఆదేశించింది. ఈ వేసవిలో ఎక్కడ కూడా త్రాగునీటి సమస్య ఉత్పన్నం కావద్దని అవసరం అయితే ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయించాలని ప్రభుత్వం ఆదేశించింది. ఈ నేపథ్యంలో సంబంధిత శాఖ అధికారులు పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతూ త్రాగునీటి సమస్య నివారణకై చర్యలు తీసుకుంటున్నారు.

## తెగుళ్ళతో రైతుల ఆందోళన

నడిగూడెం, ఫిబ్రవరి23, ప్రభాతవార్త :

వాతావరణంలో మార్పుతో తీవ్ర వర్షాభావ పరిస్థితుల కారణంగా మండలంలో సాగు చేసిన వరిపైర్లకు తెగుళ్ళు సోకడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ యాసంగిలో నిర్దేశించిన ఎకరాల్లో వరి సాగు చేయలేదు. వందల ఎకరాలు బీడులుగా ఉన్నాయి. భూగర్భ నీటిమట్టం అడుగంటడంతో బోర్లు, బావుల నుండి పూర్తి స్థాయిలో వరి పైర్లకు నీరు అందని పరిస్థితి నెలకొంది. దీంతో వరి పైర్లు ఎండి పోతున్నాయి. అగ్గి తెగులు, పాముపొడ, బాక్టీరియా, తదితర తెగుళ్ళు సోకడంతో రైతులు వివిధ రకాల మందులను పిచికారి చేస్తున్నప్పటికి ప్రయోజనం లేకుండా పోతుంది. తెగుళ్ళు అదుపులోకి రావడం లేదు. పంట దిగుబడి తగ్గే అవకాశాలు కనిపిస్తున్నాయి. వ్యవసాయ శాఖ అదికారులు క్షేత్ర పర్యటన నిర్వహించి రైతులకు సూచనలు, సలహాలు ఇస్తున్నప్పటికి వాతావరణంలో మార్పుతో తెగుళ్ల అదుపులోకి రావడం లేదు. ఈ యాసంగిలో వరి దిగుబడి తగ్గుతుందని, పెట్టిన పెట్టుబడి కూడా పూడే పరిస్థితి లేదని, అప్పుల పాలు అవ్వక తప్పదని రైతులు ఆందోళణ చెందు తున్నారు. సాగర్ ఎడమ కాలువ నీరు కూడా అందకపోవడంతో రైతులు ఆశలు వదులుకున్నారు. ఆశించిన పంట దిగుబడి వస్తుందనే నమ్మకాన్ని రైతులు కోల్పో యారు. ఈ ఏడాది వానాకాలం, యాసంగి, వరి సాగు రైతులకు కలిసి రాలేదు.

## సీనియర్ పురుషుల కబడ్డీ జట్టు ఎంపిక

హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 23 ప్రభాతవార్త

నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్‌లో మార్చి 2నుండి 4వ తేది వరకు జరిగే 70వ అంతర్ జిల్లా కబడ్డీ పోటీలలో పాల్గొనే సూరా ్యపేట జిల్లా కబడ్డీ జట్టు ఎంపిక కొరకు అర్హులైన పురుష అభ్యర్థులు ఎంపిక కొరకు రావాలని సూరా ్యపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు బెల్లంకొండ రాంచందర్‌గౌడ్, నామా నర్సింహారావులు శు క్రవారం పత్రిక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేళ్లచెరువు మండలం కందిబండ గ్రామంలో ఈ జిల్లా కబడ్డీ జట్ల ఎంపిక జరుగుతుందని అందుకోసం ఎంపికలో పాల్గొనే పురుష అభ్యర్థులు 85 కేజీలలోపు బరువు ఉండాలని, వారు తమ ఆధార్‌కార్డుతోపాటు మ్యాట్ షూతో 25వతేది ఆదివారం ఉదయం 10గంటలకు కందిబండ గ్రామంలో పాల్గొనాలని తెలిపారు. ఇతర వివరాలకు క్రీడాకారులు 7386850775, 9912381165 నెంబర్లను స ంప్రదించాలని కోరారు..

# మేడారం జాతర.. మహాద్భుతం









(మొదటి పేజీ తరువాయి..)

భక్తులు ఎదురుచూశారు. బుధ, గురు రోజుల్లో దేవతలు గమ్యస్థానాల నుండి గద్దెలకు చేరుకున్నారు. మేడారంలో సమ్మక్క పూజారులు, కన్నెపెల్లిలో సారలమ్మ పూజారులు కొలువు దీరిన ప్రదేశాల నుండి డోలు వాయిద్యాలతో ప్రత్యేక పూజలు చేసి గద్దెలపై ప్రతిష్ట చేశారు. ఈ క్రమంలో కోట్లాది మంది భక్తులు కోరిన కోరికలకు వరాలిచ్చి దీవెనలు అందించారు. ఎంతో ఆతృతగా ఎదురుచూసిన దేవతలను దర్శించుకుని మొక్కులను సమర్పించుకున్నారు. బస్సుల్లో తరలివచ్చిన లక్షలాది మంది భక్తులు ఆర్టీసీ బస్టాండ్‌లో దిగి కాలినడకన జంపన్నవాగులో పుణ్యస్నానాలు చేసి గద్దెలపై మొక్కుల రూపంలో అనుకున్నది సమర్పించారు. బంగారు ఆభరణాలు, నగలు పొరుగు దేశాలకు చెందిన కరెన్సీ నోట్లను పర్యాటకులు హుండీలలో వేశారు.

### జంపన్నవాగులో లక్షలాది మంది భక్తులు స్నానాలు

జంపన్నవాగులో లక్షలాది మంది భక్తులు స్నానాలు చేశారు. భక్తులు స్నానాలు చేసేందుకు లక్నవరం నీటిని రెండు రోజులకు ముందు గాను జంపన్నవాగులోకి వదిలారు. మంత్రులు, కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఐటిడిఏ పీవో అంకిత్, తాడ్వాయి తహసీల్దార్ తోట రవీందర్ నీటిని విడుదల చేశారు. ఇదిలా ఉండగా నీటి పారుదల శాఖ అధికారులు భక్తులు స్నానాల కోసం దారి పొడుగునా రెండు వైపులా నల్లాలను ఏర్పాటు చేశారు. నల్లాల కింద భక్తులు పుణ్యస్నానాలు చేసి పులకరించిపోయారు. హైమాస్ లైట్ల వెలుతూరులో భక్తులు స్నానాలు చేస్తుండగా ఆకాశంలో నక్షత్రాలు మిలమిల మెరిసిన చందంగా వెలుతూరు వెరజిమ్మింది. దేవతల లోకంలో దేవతలు అవతరించిన చందంగా భక్తుల స్నానాలు సాగాయి.

### విశ్రాంతి దశలో మేడారం, కన్నెపెల్లి పూజారులు

రెండు రోజుల పాటు పూజార్ల కొలువులో ప్రత్యేక పూజలు నిర్వహించి గుడి నుండి గద్దెలకు, గద్దెల స్వస్థలానికి తిరుగు ప్రయాణం చేసిన పూజార్లంతా అలసి పోయారు. బుధ, గురు రెండు రోజుల పాటు దేవతల కొలువులో ఉన్నందున శుక్రవారం రోజంతా విశ్రాంతి తీసుకుంటున్నారు. మూడవ రోజు అయిన శనివారం రోజు మళ్ళీ పూజారులు దేవతల కొలువుకు చేరుకుంటారు. మేడారం, కన్నెపెల్లి గ్రామాలలో పూజార్లతో పాటు పూజార్ల ఇండ్ల నుండి మహిళలు సైతం ఉపవాస దీక్షల్లో ఉన్నారు. ఈ కార్యక్రమంలో పూజార్ల సంఘం అధ్యక్షుడు సిద్దబోయిన జగ్గారావు, సిద్దబోయిన మునేందర్, కొక్కెర కృష్ణ, సిద్దబోయిన స్వామి, సిద్దబోయిన వెంకటేష్, సిద్దబోయిన సుధాకర్, బోజారావు, జనార్ధన్, ఆలయ ప్రధాన అర్చకులు సిద్దబోయిన అరుణ్‌కుమార్, సిద్దబోయిన అనిల్‌కుమార్, తదితరులు ఉన్నారు.

### నేడే సమ్మక్క సారలమ్మ దేవతలు వనప్రవేశం

గద్దెలపై కొలువు దీరిన సమ్మక్క సారలమ్మ, గోవిందరాజు, పగిడిద్దరాజు, జంపన్నతో పాటు నలుగురిని శనివారం సాయంత్రం గద్దెలపై నుండి పూజారులు గమ్యస్థానాలకు చేరుస్తారు. డోలు వాయిద్యాలతో పోలీసు బందోబస్తు నడుమ 7.30 గంటలకు గమ్యస్థానాలకు చేరుకుంటారు. దీంతో వన ప్రవేశ కార్యక్రమం ముగుస్తుంది.

### వనదేవతలను దర్శించుకున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

తెలంగాణ కుంభమేళాగా పేరుగాంచిన మేడారం సమ్మక్క సారక్క జాతరకు శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా మేడారం చేరుకున్నారు. ముఖ్యమంత్రికి రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల సుధీర్‌బాబు మంత్రి కొండా సురేఖతో పాటు అధికారులు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వనదేవతలను దర్శించుకుని నిలువెత్తు బంగారాన్ని మొక్కుగా సమర్పించుకున్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. మేడారంలో జరుగుతున్న కుంభమేళాకు వచ్చి వనదేవతలను దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ముఖ్యమంత్రితోపాటు సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

### సమ్మక్క సారలమ్మలను దర్శించుకున్న గవర్నర్, కేంద్ర మంత్రి

తెలంగాణ గవర్నర్ తమిళసై సౌందర్యరాజన్, కేంద్ర గిరిజన శాఖ మంత్రి అర్జున్ ముండా శుక్రవారం మేడారం మహాజాతరలో పాల్గొన్నారు. గవర్నర్ వనదేవతలను సందర్శించి మొక్కులు చెల్లించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మేడారం మహాజాతరలో గవర్నర్ హోదాలో మూడో సారి పాల్గొనడం చాలా సంతోషాన్నిచ్చిందని అన్నారు. గిరిజన ఆచార వ్యవహారాలకు అనుగుణంగా జరిగే జాతర సందర్భంగా దేశంలో గిరిజనులందరికీ ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. గవర్నర్‌కు రాష్ట్ర మంత్రులు, అధికారులు స్వాగతం పలికారు.



## స్వయం ఉపాధి అవకాశాలను మెరుగుపర్చుకోవాలి



**చౌటుప్పల్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త**

యువత స్థానిక వనరులను సద్వినియోగం చేసుకుంటూ స్వయం ఉపాధి అవకాశాలను మెరుగుపర్చుకోవాలని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. స్థానిక చౌటుప్పల్ షాపింగ్ కాంప్లెక్స్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ రంజని ఫ్లెక్సీ ప్రింటింగ్ షాపును ఆయన శుక్రవారం ప్రారంభించారు. ఆ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాణిజ్య సముదాయాలను ఏర్పాటు చేసుకుని మరో పది మందికి ఉపాధి అవకాశాలను కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, కౌన్సిలర్లు ఎండి.బాబా షరీప్, సుల్తాన్ రాజు, శ్రీధర్‌బాబు, నాయకులు గోశిక కరుణాకర్, షాపు నిర్వాహకులు పొట్టబత్తిని సురేష్, సూరెపల్లి సుధాకర్ తదితరులున్నారు.

## స్వయం సహాయక ఉపాధిపై అవగాహన



**సంస్థాన్‌నారాయణపురం, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త**

సంస్థాన్‌నారాయణపురం మండలం కడీలబావితండాలో విశ్వ ప్రగతి అనే స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మహిళలకు శుక్రవారం స్వయం సహాయక ఉపాధిపై ట్రైనింగ్ నిర్వహించారు. ఫినాయిల్ తయారు, వాసిలిన్ తయారు, జండూంబాం తయారు, సర్ఫ్ తయారు చేయడం తదితర తయారీలపై ఆ సంస్థ కో-ఆర్డినేటర్ డేవిడ్ చంద్రయ్య శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి వెంకటేశ్వర్లు, కిషన్, రాములు, అనిత, గన్న, సువర్ణ, శోభ, సబిత, యాదయ్య తదితరులున్నారు.

## ప్రతి గ్రామంలో 100మంది కూలీలకు పని కల్పించాలి : డిఆర్‌డిఏ నాగిరెడ్డి

**మర్రిగూడ, 23ఫిబ్రవరి, ప్రభాతవార్త:**

జిల్లాలోని 84 గ్రామపంచాయతీలలో ప్రతి గ్రామంలో వందమందికి ఉపాధిహామి పథకంలో తప్పక పని కల్పించాలని డిఆర్‌డిఏ పిడి నాగిరెడివ్ద అన్నారు. ప్రతి కూలికి 272 రూపాయల వేతనం ఇచ్చే విదంగా చూడాలని, అందుకు అనుగునంగా 300శాతం పనులకు ప్రణాళిక రూపొందించాలిని అధికారులకు సూచించారు.ప్రతి కూలికి ఆధార్ అనుసంధానం చేయాలని వేసవికాలం సమీపిస్తున్నందున కూలీలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మంచినీరు,పని ప్రదేశాలలో టెంట్ తదితర సౌకర్యాలు కల్పించాలని నాగిరెడ్డి అన్నారు.ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో మొక్కలు పెంచుతున్నామని , మొక్కలు వందకు వంద శాతం పెరిగే విదంగా చూడాలన్నారు. కాగా ఉపాధిహామి కూలీల మాస్టరుతో మాట్లాడారు.కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నాగిరెడ్డి వెంట ఎపిడి నవీన్, ఎంపిడివో ముందయ్య, ఎపివో వెంకటేశం,పంచాయతీ కార్యదర్శి అక్షిత, ఫీల్డ్ అసిస్టెంట్ భిక్షమయ్య, ఉపాధిహామి కూలీలు పాల్గొన్నారు.



## వెంకంబావిలో నీటి సమస్యను పరిష్కరించాలి



**సంస్థాన్‌నారాయణపురం, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త**

సంస్థాన్‌నారాయణపురం మండలం వెంకంబావితండాలో తీవ్రమైన మంచినీటి సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేసూ్త శుక్రవారం గ్రామ మహిళలు ఎంపిడిఓకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు మాట్లాడుతూ గ్రామంలో నెలకొన్న నీటి సమస్యను పరిష్కరించేందుకు పంచాయతీ కార్యదర్శికి విన్నవించగా పరిష్కంచేందుకు స్పెషల్ ఆఫీసర్‌కు ఫోన్‌లో తెలిపాడు. అదేమి పట్టనట్లుగా వ్యవహారించడంతో పాటు నీటి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తున్న కార్యదర్శిపై ఆగ్రహం వ్యక్తం చేయడం సరికాదన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో పి.రాజు, కె.రాజు, శ్రీను, సుశీల, లాలు, లక్ష్మి, వసంత, రమేష్, రవి, లచ్చు, రుప్లా, రవి, బాలు తదితరులున్నారు.

## క్రీడలు యువతలో ఆత్మస్థైర్యాన్ని పెంచుతాయి : పింగల్‌రెడ్డి





**బీబీనగర్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త**

యువతలో క్రీడా పోటీలు ఆత్మస్థైర్యాన్ని పెంపొందించేందుకు దోహదపడుతాయని బిఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు గోలి పింగల్‌రెడ్డి అన్నారు. కబడ్డీ క్రీడాకారులకు పింగల్ అన్న సేవాదళ్ ఆధ్వర్యంలో రూపొందించిన జెర్సీలను శుక్రవారం ఆయన క్రీడాకారులకు పంపిణీ చేశారు. ఈ సందర భ్ంగా ఆయన మాట్లాడుతూ కొడితే కొట్టాలిరా.. సిక్స్ కొట్టాలి.. ఆడితే ఆడాలిగా రఫ్ ఆడాలి అన్నట్లుగా మీ రకీడా నైపుణ్యాన్ని ప్రదర్శిస్తూ భవిష్యత్తులో క్రీడల విభాగంలో ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాలన్నారు. నిత్యం క్రీడా సాధన కోసం కబడ్డీ కోర్టును తయారు చేపించి సాయంత్రం వేళల్లో విద్యుత్ లైట్ల వెలుతులో సాధన చేసుకునే విధంగా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మండల కో-ఆప్షన్ సభ్యులు ఎండి.అక్బర్, మాజీ ఉప సర్పంచు ఎండి.దస్తగిరి, రవీందర్, ఎలుగల నరేందర్, సామల ప్రవీణ్‌రెడ్డి, కవాడి ప్రశాంత్‌రెడ్డి, దేవరుప్పల రాజశేఖర్, జానీ, పెరబోయిన శేఖర్, క్రీడాకారులు తదితరులున్నారు.

## అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ పట్టివేత

**కేతేపల్లి, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:**

కేతేపల్లి మండలం బీమారం గ్రామం వద్ద ఇసుక ట్రాక్టర్‌ను పట్టుకున్నారు. గండికోట జానకి రాములు అనే వ్యక్తి, గ్రామం బీమారం అను అతను మూసీ నది నుంచి శుక్రవారం అక్రమంగా ఇసుకను తరలిస్తుండగా పట్టుకున్నారు. ఈ విషయంపై ఎస్ఐ శివతేజ కేసు నమోదు చేసుకొని విచారణ చేస్తున్నట్లు తెలిపారు.



## సీతారామచంద్ర స్వామి ఆలయాభివృద్ధికి కృషి చేస్తా : ఎమ్మెల్యే కోమటిరెడ్డి



**చౌటుప్పల్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త**

చౌటుప్పల్ శ్రీశ్రీశ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయ నూతన పాలకవర్గం మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజుతో కలిసి శుక్రవారం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని హైద్రాబాద్‌లోని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి సత్కరించారు. ఈ సందర్భంగా రాజగోపాల్‌రెడ్డికి తెలంగాణ మంత్రి వర్గంలో చోటు లభించాలని ఆకాంక్షిస్తూ వేద పండితులతో వేద ఆశీర్వదనం నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ సీతారామచంద్ర స్వామి ఆలయ అభివృద్ధి కోసం శక్తి వంచన లేకుండా తనవంతు కృషి అందజేస్తానని ఈ సందర్భంగా నూతన పాలకమండలి సభ్యులకు హామీ ఇచ్చారు. ఈ కార ్యక్రమంలో ఆలయ నూతన చైర్మన్ బొబ్బిళ్ల మురళి, కమిటీ సభ్యులు కాంశెట్టి చంద్రశేఖర్, గుర్రం వెంకటేశం , పోలోజు శ్రీలత శ్రీనివాసచారి, తూర్పాటి నర్సిహా, బ్లాక్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇ ంద్రసేనారెడ్డి, సుర్వి నర్సింహాగౌడ్, పెద్దగోని రమేష్‌గౌడ్ తదితరులున్నారు.

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



**చిట్యాల, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:**

చిట్యాల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఒకరోజు ఉపాధ్యాయులుగా, అధికారులుగా, ప్రజాప్రతినిధులుగా వ్యవహరించారు. ప్రధానోపాధ్యాయులుగా కార్తీక్, విద్యాశాఖ మంత్రిగా సంధ్య, ఎమ్మెల్యేగా హేమంత్ కుమార్, పాఠశాల డైరక్టర్ నగీనా, జిల్లా కలెక్టర్‌గా సుష్మ, జిల్లా విద్యాధికారిగా సతీష్, మున్సిపల్ చైర్మన్‌గా సంధ్య, మండల విద్యాధికారి షేక్ ఫర్హానా, విద్యా కమిటి చైర్మన్‌గా ఎండి కైఫ్, ఉపాధ్యాయులుగా పలువురు విద్యార్థులు పాఠాలు బోధించి తమ పాత్రలను చక్కగా పోషించారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.కరుణాకర్‌రెడ్డి, బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## అధిష్టానం ఆదేశిస్తే నల్లగొండ ఎంపిగా పోటీ చేస్తా

### బిజెపి నల్లగొండ పార్లమెంట్ కో కన్వీనర్ మన్మధరెడ్డి

**నల్లగొండ అర్బన్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:**

అదిష్టానం ఆదేశిస్తే నల్లగొండ ఎంపిగా పోటీ చేస్తానని, బిజెపి అదిష్టానంపై పూర్తి నమ్మకం ఉందని నల్లగొండ పార్లమెంట్ టికెట్ ఆశిస్తున్న బిజెపి నాయకులు, బిజెపి నల్లగొండ పార్లమెంట్ కోకన్వీనర్ తుక్కాని మన్మధరెడ్డి చెప్పారు. శుక్రవారం నల్లగొండలోని మనోరమలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక స్థానాలను బిజెపి పార్టీ కైవసం చేసుకుంటుందన్నారు. ప్రధాని నరేంద్రమోడీ బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం ప్రవేశపెడుతున్న అనేక సంక్షేమ పథకాలతో ప్రజలందరూ మరోసారి కేంద్రంలో నరేంద్రమోడీ ప్రభుత్వాన్ని గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. పేద ప్రజలను దృష్టిలో పెట్టుకొని ఆయుష్మాన్ భారత్ పథకంతో రూ. 5లక్షల నుండి రూ. 10లక్షల వరకు పెంచిన ఘనత నరేంద్ర మోడీదేనన్నారు. సబ్‌కా సాత్, సబ్‌కా వికాస్, అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. ఐదు వందల సంవత్సరాల హిందువుల కల అయిన అయోధ్యలో రామ మందిర నిర్మాణం నిర్మాణం బాల రాముని ప్రాణప్రతిష్ట నరేంద్రమోడీ ప్రభుత్వంలో జరగడం గొప్ప విశేషమని నరేంద్రమోడీ కారణజన్ముడని దైవ స్వరూపుడని కొనియాడారు. అన్ని వర్గాల ప్రజల మద్దతుతో ప్రజల యొక్క ఆశీర్వాదంతో అత్యధిక మెజార్టీతో గెలుస్తామని తెలిపారు. సమావేశంలో బిజెపి ఓబిసి మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి బూర మల్సూర్ గౌడ్, పాలకూరి రవిగౌడ్, ఫణి నాయుడు, రాపర్తి హరిప్రసాద్, పెనుగొండ రవివర్మ, సందీప్‌గౌడ్, చిలువేరు మనోహర్, జల్లి గణేష్, నారాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రగతి పనులతో దీర్ఘకాలిక సమస్యలకు పరిష్కారం

**-కోదాడ పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దుతా**

**-రూ.40 కోట్లతో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే పద్మావతి శంకుస్థాపన**



*కోదాడ రూరల్,ఫిబ్రవరి23,ప్రభాతవార్త :*

కోదాడ పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తానని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి తెలిపారు. శుక్రవారం పట్టణ పరిధిలో సుమారు రూ.40కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలకు మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీలతో కలిసి శంకుస్థాపన చేశారు. ముందుగా పట్టణంలోని విజయవాడ హైవేను అనుకొని దుర్గాపురం, కోమరమండ వై.జంక్షన్‌ల వద్ద స్వాగత ఆర్చి నిర్మాణానికి రూ.కోటి పనులకు, శ్రీరంగపురం, బాలాజీ నగర్ రూ.2,80,00,000లతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నిర్మానానికి, ఖమ్మం క్రాస్ రోడ్ వద్ద కూడలి అభివృద్ధికి రూ.50లక్షలతో, చెరువు కట్ట సుందీకరణకు రూ.8కోట్లతో, శ్రీమన్నారాయణ కాలనీలో అమృత్ 2.0 పథకం కింద త్రాగునీటి కొరకు రూ.25,80,00,000లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చచేశారు. అనంతరం పట్టణంలోని 18వ వార్డులో రూ.8లక్షలతో చేపట్టిన సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులను, ఆరో వార్డులో రూ.4లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును, శ్రీమన్నారాయణ కాలనీలో 6 లక్షలతో నిర్మించిన పార్కును ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పట్టణ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ఎన్ని నిధులైన తీసుకువచ్చి మోడల్ పట్టణంగా తీర్చిదిద్ది ఒక ప్రణాళిక ప్రకారం పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు, ఆర్డీవో సూర్యనారాయణ, డీఎంహెచ్ఓ, కోటాచలం, మున్సిపల్ కమీషనర్ రమాదేవి, మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, నాయకులు చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, వంగవీటి రామారావు, పార సీతయ్య, కౌన్సిలర్లు కర్రీ శివ, సుబ్బారావు, గంధం యాదగిరి తదితరులు పాల్గొన్నారు.




## పుట్టినరోజు సందర్భంగా ఇందిరా అనాధ, వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం

*మునగాల,ఫిబ్రవరి23,ప్రభాతవార్త :*



శుక్రవారం మునగాల మండల పరిధిలోని ముకుం దాపురం గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న అనాధ వృద్ధ అనాధ ఆశ్రమంలో మండల పరిధిలోని కృష్ణానగర్ గ్రామానికి చెందిన వీరంశెట్టి సైదులు కుమారుడు వరుణ్ పుట్టినరోజు సందర్భంగా ఆశ్రమంలో ఉన్న అనాధ వృద్ధులకు మానసిక దివ్యాంగులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ముందుగా వృద్ధుల అనాధల సమక్షంలో కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఏఎస్ఆర్ వృక్షం ఇన్ఫ్రా డెవలపర్స్ చైర్మన్ ఆవుల సైదేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆశ్రమంలో ఉన్న వృధ్ధులు వరుణ్‌కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. సామాజిక ఉద్యమకారులు వేమూరి సత్యనారాయణ, ముదుంబై రామయ్య, సైదమ్మ, ఆశ్రమ నిర్వాహకురాలు నాగిరెడ్డి విజయమ్మ, కోఆర్డినేటర్ వాచేపల్లి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌ఎస్పీ భూములను కాపాడాలి

**-ఎన్‌ఎస్పీ భూమిలో కోర్టు నిర్మాణాలు చేపట్టవద్దని సిపిఐ ఆధ్వర్యంలో ఆర్డిఓకు వినతిపత్రం**

*కోదాడ రూరల్,ఫిబ్రవరి23,ప్రభాతవార్త :*



పట్టణంలోని ఎన్‌ఎస్పి భూములను కాపాడుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణంలో ఎన్‌ఎస్పి భూముల్లో కోర్టు నిర్మాణం ఇతర ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణానికి అనుమతులు ఇవ్వవద్దని సిపిఐ ఆధ్వర్యంలో కోదాడ ఆర్డిఓకు వినతిపత్రం అందజేసి మాట్లాడారు. కోదాడలో సర్వేనెంబర్ 149/ఎ/1లో 3.06 ఎకరాల భూమిని నీటిపారుదల శాఖ అదికారుల కార్యాలయ నిర్మాణ నిమిత్తం ప్రభుత్వం కేటాయించిందని గత ఎమ్మెల్యే ఇట్టి భూమిలో ఎటువంటి అనుమతులు లేకుండా ఎమ్మెల్యే అధికార గృహం రూరల్ పోలీస్ స్టేషన్ ఇతర కార్యాలయాల ఏర్పాటుకు చేశారని, ప్రస్తుతం న్యాయస్థాన భవన నిర్మాణానికి ఏర్పాట్లు చేస్తున్నారని, ఇట్టి భూమిని నీటిపారుదల శాఖ కార్యాలయాలకు వినియోగించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. గతంలో సిపిఐ పార్టీ పక్షాన అన్యాక్రాంతమవుతున్న ఈ భూమిని కాపాడాలని అధికారులకు తెలియజేసిన ఫలితం లేకుండా పోయిందని వాపోయారు. ప్రస్తుత ప్రభుత్వం ఎన్‌ఎస్పి భూములను కాపాడాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మేకల శ్రీనివాస్, మండవ వెంకటేశ్వర్లు, లతీఫ్, బత్తినేని హనుమంతరావు, చేపూరి కొండలు, నాగుల మేర, ఉపతల శీను, సాహెబ్ అలీ, ఆంజనేయులు, మట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## కనుల పండుగగా అభయాంజనేయ స్వామి ఆలయ వార్షికోత్సవం

*కోదాడ రూరల్,ఫిబ్రవరి23,ప్రభాతవార్త :*



పట్టణంలోని శ్రీరంగాపురం అభయాంజనేయ స్వామి 21వ వార్షికోత్సవం ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు వనపర్తి రామయ్య ఆధ్వర్యంలో శుక్రవారం భక్తజన సమూహంలో కనుల పండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా కోదాడ ఎమ్మెల్మే ఉత్తమ్ పద్మావతి, మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావుల శాంతి కళ్యాణంలో పాల్గొని, ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అభయాంజనేయ స్వామి కరుణాకటాక్షంతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలన్నారు. ఆలయ అభివృద్ధికి తన వంతు సహకారం అందజేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు వనపర్తి రామయ్య, మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల, చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, వంగవీటి రామారావు, కందుల కోటేశ్వరరావు, చంద్రశేఖర్, కర్రి శివ, సుబ్బారావు, ఆలయ కమిటీ కోశాధికారి బెక్కం వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు మల్లు దుర్గా రెడ్డి, కుర్రి నరసయ్య, పల్లా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## అన్ని డాక్యుమెంట్స్ ఇచ్చిన ఆరు నెలలుగా తిప్పిస్తున్నారు

*అనంతగిరి,ఫిబ్రవరి23,ప్రభాతవార్త :*



డిజిటలేషన్ తర్వాత కేబుల్ ఆపరేటర్లు అనేక ఆర్థిక ఒడిదుడుకులు ఎదుర్కొంటున్నారని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి ఎటువంటి సహాయం అందకపోవడంతో వారి కుటుంబాల పరిస్తితి దయనీయంగా ఉందని, బ్యాంకు నుండి లోను కూడా మంజూరు చేయకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని, కేబుల్ ఆపరేటర్ కొలిచలం శ్రీనివాసరావు పేర్కొన్నారు. అనంతగిరి మండల పరిధిలో ఖానాపురం గ్రామంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. కేబుల్ ఆపరేటర్‌గా 15 సంవత్సరాల నుంచి పనిచేస్తున్నారు. వాటికి సంబంధించిన సామాను పాతవి కావడంతో కొత్తగా టెక్నాలజీ పరంగా కేబుల్ రంగాన్ని అభివృద్ధి పరిచే విధంగా ఇంటింటికి నెట్టు టీవీ రెండు కలెక్షన్ ఇచ్చే విధంగా టెక్నాలజీ పరంగా ముందుకు వెళ్దామని, పిఎం ఈజిపి కింద కొత్త సామాన్ల కోసం అనంతగిరి ఎస్‌బిఐలో అప్లై చేయడం చేసానని తెలిపారు. బ్రాంచ్ వారు గత ఆరు నెలల నుంచి ఆ ఫైల్‌ను పక్కన పెట్టి, కారణం అడిగితే నీకు ఇప్పటికే కేబుల్ నెట్వర్క్ ఉంది కదా మీకు లోన్ ఎట్లా ఇస్తాం అని అంటున్నారని పేర్కొన్నారు. కేబుల్ టీవీకి సంబంధించి రిసీవర్లు బాక్సులు పాతవి అయిపోయాయని, ఇప్పుడు మొత్తం డిజిటల్ కావడంతో కొత్త సామాను కోసం కొనుక్కోవడానికి నా ఆర్థిక అభివృద్ధి సరిపోక సబ్సిడీకి వెళ్లానని, కేంద్ర ప్రభుత్వం కూడా పాతవి అయిపోతే కొత్తవి సామాన్ల కోసం అప్లై చేసుకునే విధంగా పథకాన్ని ప్రవేశపెట్టింది కదా అని, బ్యాంకు వారిని ప్రశ్నిస్తే, నిర్లక్ష్యంగా మాట్లాడుతున్నారని, ఇప్పటికైనా సూర్యాపేట మెయిన్ బ్రాంచ్ వారు తనకు లోన్ మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని వేడుకున్నారు.

## రేషన్ దుకాణం ఆకస్మిక తనిఖీ

*అనంతగిరి,ఫిబ్రవరి23,ప్రభాతవార్త :*



రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఉచిత బియ్యాన్ని పంపిణీ చేస్తుందని రేషన్ డీలర్లు ప్రభుత్వ సూచనల మేరకు బియ్యాన్ని అందించాలని అనంతగిరి తహసిల్దార్ రవికుమార్ పేర్కొన్నారు. అనంతగిరి మండలంలోని దుకాణాన్ని శుక్రవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన రేషన్ దుకాణికి సంబంధించిన పలు విషయాలను రేషన్ డీలర్ అంతయ్యను అడిగి తెలుసుకున్నారు. ఎటువంటి అవకతవకలకు పాల్పడవద్దని సూచించారు. అదేవిధంగా ప్రభుత్వం అందిస్తున్న బియ్యాన్ని తినడానికి వినియోగించుకోవాలని, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా దుర్వినియోగం చేయకూడదని ఆయన కోరారు. అక్రమంగా ఎవరైనా బియ్యం అమ్మిన, కొనిన వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. వారి వెంట రెవెన్యూ ఆర్ఐ జానీ పాషా ఉన్నారు.

## మోడల్ స్కూల్‌లో ప్రవేశాల కోసం దరఖాస్తు గడవు పొడిగింపు

*మునగాల,ఫిబ్రవరి23,ప్రభాతవార్త :*

మునగాల ప్రభుత్వ మోడల్ స్కూల్‌లో 2024-25 విద్యాసంవత్సరానికి గాను 6,7,8,9,10 తరగతుల ప్రవేశాల కొరకు ఆన్లైన్‌లో దరఖాస్తు చేసుకొనుటకు మార్చి 2వ తేదీ వరకు గడవును పొడిగించడం జరిగిందని మునగాల మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సాయిఈశ్వరి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## రామాలయం పునఃనిర్మాణ విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి కొనసాగుతున్న విరాళాలు

*కోదాడ రూరల్,ఫిబ్రవరి23,ప్రభాతవార్త :*



పట్టణంలోని కోదండ రామాలయం పునర్నిర్మాణం గావించుకొని మార్చి 20న విగ్రహాల ప్రతిష్ట మహోత్సవం జరగనున్న నేపథ్యంలో పట్టణానికి చెందిన పలువురు భక్తులకు కులమతాలకతీతంగా తమ భాగస్వామ్యం దేవాలయ ప్రతిష్ట కార్యక్రమంలో ఉండాలని ఆశిస్తూ విరాళాలను అందజేస్తున్నారు. శుక్రవారం పట్టణానికి చెందిన చెరుకూరి ప్రభాకర్‌రావు రూ.5లోలు, దంతాల నాగయ్య రూ.2లోలు, కల్లూరు సత్యనారాయణ రూ.2లక్షలు, సుతారి వెంకటయ్య కుమార్తె రూ.2లక్షలు, అమరనాయుని వేదాంత రావు, ప్రేమ్ కర్ణ్ రెడ్డిలు రూ.లక్ష, పశ్య నవీన్ రెడ్డి రూ.లక్ష, చింతల వీరయ్య రూ.లక్ష, డాక్టర్ సుబ్బారావు రూ.లక్ష, డాక్టర్ రామారావు రూ.లక్ష, ఏరేన్ని వెంకటరత్నం బాబు రూ.లక్ష, పోటు వెంకటేశ్వర్లు రూ.లక్ష, మోత్కూరి నాగాచారి రూ.లక్ష, రంగిశెట్టి వెంకటప్పయ్య రూ.లక్ష, కేతిరెడ్డి అమృత రెడ్డి రూ.లక్షలను విగ్రహ ప్రతిష్ట నిర్వహణ కమిటీ వారికి అందజేశారు. వీరితో పాటు పలువురు రూ.50వేలు, రూ.25వేలను విరాళంగా అందజేశారు.

నల్లగొండ వార్త

# రానున్న ఎన్నికల్లో బిజెపిదే హవా

## ఎమ్మెల్యేలు వెంకటరమణారెడ్డి, రాకేష్‌రెడ్డి



మర్రిగూడ,23ఫిబ్రవరి,ప్రభాతవార్త: అమలు కాని ఆరు గ్యారెంటీలతో కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేస్తుందని, రానున్న పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి హవా కొనసాగుతుందని కామారెడ్డి,ఆర్మూర్ శాసన సభ్యులు కాటేపల్లి వెంకటరమరణారెడ్డి, రాకేష్‌రెడ్డిలు అన్నారు.విజయ సంకల్ప యాత్రలో భాగంగా శుక్రవారం మండలంలోని పలు గ్రామాలలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం మండలంలో ఏర్పాటు చేసిన సభలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మవద్దని,శ్వేత పత్రాలతో ప్రజల దృష్టిని మరల్చుతుందన్నారు.రాష్ట్రంలో జరుగుతున్న ప్రతి అభివృద్ధి పనులలో కేంద్ర ప్రభుత్వం వాటా ఉందన్నారు.కాంగ్రెస్ నాయకులు విమర్శలు మాని పాలనపై దృష్టి సారించాలని అన్నారు. సురక్షిత పాలన బిజెపితోనే సాధ్యం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మధ్యప్రదేశ్ ఇన్చార్జ్ మురళీధర్‌రావు, మాజీ ఎంపి బూర నర్సయ్యగౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగిడి మనోహర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు వర్షిత్‌రెడ్డి, నాయకులు మరేందర్‌రెడ్డి, శ్రీను ముదిరాజ్, గోపాల్, బోయపల్లి రాజు గౌడ్,పగిళ్ల లింగస్వామి, పంగ యాదయ్య,రాజేందర్ నాయక్,తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాలకు కరెంటు సరఫరా చేయాలి



మర్రిగూడ,23ఫిబ్రవరి,ప్రభాతవార్త: అంగన్వాడీ కేంద్రాలకు కరెంటు సరఫరా చేయాలని బిఆర్ఎస్ జిల్లా నాయకులు చెరుకు లింగం గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మర్రిగూడ మండల వ్యాప్తంగా 49 అంగన్వాడీ కేంద్రాలు ఉన్నాయని, 494 చిన్నారులు విద్యను నేర్చుకుంటున్నారన్నారు. చిన్నారులు వేసవి కాలంలో ఎండవేడిని తట్టుకోలేక పోతున్నారని,ప్రభుత్వం వెంటనే స్పందించి అంగన్వాడీ కేంద్రాలకు కరెంటు,ఫ్యాన్‌ల సౌకర్యం కల్పించాలని చెరుకు లింగం గౌడ్ ఒక ప్రకటన ద్వారా ప్రభుత్వాన్ని,విద్యుత్ శాఖను కోరారు.

# కేంద్ర బిజెపి దాడులను ఖండించాలి

## సిఐటియు



మర్రిగూడ,23ఫిబ్రవరి,ప్రభాతవార్త: బిజెపి ప్రభుత్వం రైతులపై చేస్తున్న దాడులను ఖండిం చాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య డిమాండ్ చేశారు. మేటి చందాపురం గ్రామ పంచాయతీ పరిధిలో సిఐటియు రైతు సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన తెలిపారు. రైతులపై బిజెపి ప్రభుత్వ దాడులను మేధావులు, అన్ని వర్గాల ప్రజలు ఖడించాలన్నారు.వచ్చే ఎన్నికల్లో రైతులు, కార్మికులు బిజెపికి తగిన బుద్ధి చెబుతారని అన్నారు. గిరి వెంకటయ్య,పదం రాములు,యాదయ్య, యాదాచారి, ఏరుకొండ లచ్చయ్య, ఊరిపక్క నరసింహ, భిక్షమయ్య, దొడ్డి రఘు,యనమల కృష్ణయ్య,తదితరులు పాల్గొన్నారు.

# మద్యం అమ్మితే చర్యలు తప్పవు

## బెల్టుషాపు నిర్వాహకులకు కౌన్సిలింగ్

## ఎస్ఐ వెంకటేశ్వర్లు

మునుగోడు,23ఫిబ్రవరి,ప్రభాతవార్త: గ్రామాలలో నిర్వహిస్తున్న దుకాణాలలో మద్యం అమ్మితే చర్యలు తప్పవని ఎస్ఐ వెంకటేశ్వర్లు అన్నారు.శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో మండలంలోని వివిద గ్రామాలలో కిరాణ దుకానలలో మద్యం అమ్మకూడదని బెల్టు షాపు నిర్వాహకులకు కౌన్సిలింగ్ చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఆదేశాల మేరకు మండలంలో బెల్టుషాపుల నిషేధం అమలు చేయనున్నట్లు తెలిపారు.గ్రామాలలో యువత మద్యానికి అలవాటు కాకుండా కుటుంబ యజమానులు ప్రత్యేక శ్రద్ధవహించాలన్నారు. మునుగోడులో మద్యపాన నిషేధమే ధ్యేయంగా అక్రమ బెల్టు షాపు నిర్వాహకులపై చర్యలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, వివిద గ్రామాల దుకాణ యజమానులు పాల్గొన్నారు.

# రాజగోపాల్‌రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలి

## హోమం చేసిన గ్రామస్తులు



మునుగోడు,23ఫిబ్రవరి,ప్రభాతవార్త: మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి మంత్రి పదవి రావాలంటూ మండల పరిధిలోని చీకటిమామిడి గ్రామంలో సీతారామ దేవాలయంలో శుక్రవారం గ్రామస్తులతో కలిసి డిసిసిబి డైరెక్టర్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి హోమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ సమయంలో అనేక పోరాటాలు చేసి రాష్ట్ర ఏర్పాటులో కీలక పాత్ర పోషించిన రాజగోపాల్‌రఎడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని అధిష్టానాన్ని కోరారు. మునుగోడు అభివృద్ధికి అహర్నిషలు కష్టపడుతున్న ఆయనకు మంత్రి పదవిఇచ్చి ఈ ప్రాంత ప్రజల కోరిక నెరవేర్చాలన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ఎంతో కృషి చేశారని గుర్తు చేశారు.మునుగోడు ప్రాంతానికే కాకుండా జిల్లా అభివృద్ధికి,రాష్ట్రానికి ఆయన సేవలు అవసరమన్నారు.ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ డైరెక్టర్ మేకల మల్లయ్య, మాజీ సర్పంచ్ పాలకూరి యాదయ్య, మాజీ డైరెక్టర్ తాటికొండ సైదులు, నాయకులు అనంత లింగస్వామి,ఎరుకొండ అంజయ్య, పోలగోని ప్రకాష్, జీడిమడ్ల ధర్మయ్య,రడం వెంకన్న, పగిళ్ల నగేష్,మారగోని నర్సింహ ఎస్‌కె ముస్తఫా,బోయపల్లి యాదగిరి,గ్రామస్తులు ,తదితరులు పాల్గొన్నారు.

# పలివెల పాఠశాల విద్యార్థులకు సైకిళ్ల బహుకరణ

మునుగోడు,23ఫిబ్రవరి,ప్రభాతవార్త: పలివెల జిల్లా పరిషత్ పాఠశాలలో చదువుతున్న చుట్టుపక్కల గ్రామాలనుండి వచ్చే విద్యార్థిని,విద్యార్థులకు శుక్రవారం సింక్రోని ఫైనాన్స్,అసిస్ట్ సంస్థవారు 120 సైకిళ్లను అందజేశారు.అంతేకాకుండా పాఠశాలలో విద్యార్థులకు ఉపయోగపడే కంప్యూటర్‌లు,లైబ్రరీ బుక్స్,వృత్తి విద్యా కోర్సులో భాగంగా కుట్ల ,అల్లికలు నేర్చుకునేందుకు కుట్టమిషన్లు,ప్రయోగశాల పరికరాలను అందించారు. ఈ కార్యక్రమం ప్రధానోపాధ్యాయులు రఫి అధ్యక్షతన జరుగగా,ముఖ్య అతిథులుగా విచ్చేసిన వెంకట్‌ప్రసాద్ మాట్లాడుతూ వివిద గ్రామాలనుంచి వచ్చే విద్యార్థులు ఈ సైకిళ్లను సద్వినియోగం చేసుకొని పాఠశాలకు సకాలంలో చేరుకుని మంచి చదువులు చదవాలని,పాఠశాలకు, గ్రామానికి పేరు తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో రవిబాబు,మూర్తి,పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, వారిని ఘనంగా సన్మానించారు.




# మోడల్ స్కూల్లో ఘనంగా వార్షికోత్సవ,ఫేర్‌వెల్ డే వేడుకలు

ఆత్మకూరు,23ఫిబ్రవరి,ప్రభాతవార్త:




స్థానిక మోడల్ స్కూల్,కాలేజిలో వార్షికోత్సవ,ఫేర్వేల్‌డే వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జి. విజయలక్ష్మి మాట్లాడుతూ పదవ తరగతి,ఇంటర్ విద్యార్థులు కష్ట పడి చదివి వార్షిక పరీక్షలలో మంచి మార్కులు తెచ్చుకోవాలని, అందరూ ఉత్తీర్ణత సాధించాలని,ఉన్నత విద్యను అభ్యసించాలని కోరారు.ఈ సందర్భంగా విద్యార్థుల ఉపన్యాసాలు, పాటలు,డ్యాన్స్‌లు ఆకట్టుకున్నాయి. అద్యాపక బృందం,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# అమరుల ఆశయాల సాధనకు ముందుకు సాగుదాం

ఆత్మకూరు,23ఫిబ్రవరి,ప్రభాతవార్త:



విప్లవోద్యమ సీనియర్ నాయకులు, అమరుడు కామ్రేడ్ ఆరుట్ల శంకర్‌రెడ్డి వర్ధంతిని పురస్కరించుకుని రైతుకూలీ పోరాట సమితి ఆధ్వర్యంలో రామన్నగూడెం గ్రామంలోని మెయిన్ సెంటర్‌లో శుక్రవారం శంకర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా తెలంగాణ రైతు కూలీ పోరాట సమితి రాష్ట్ర గౌరవాధ్యక్షులు కామ్రేడ్ బొమ్మకంటి కొమరయ్య పాల్గొని మాట్లాడుతూ ఉమ్మడి నల్లగొండ జిల్లాలో రామన్నగూడెం గ్రామ నాటినుండి నేటివరకు ఒక ఉద్యమ కేంద్రంగా ఉందన్నారు.భూస్వామ్య, పెత్తందారి, ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేక విధానాలకు పోరాటాలు నిర్వహించడంలో గ్రామం ముందుందని అన్నారు. మద్య తరగతి కుటుంబంలో పుట్టిన కామ్రేడ్ ఆరుట్ల శంకర్‌రెడ్డి అసమానతలు లేని వ్యవస్థకోసం,సమసమాజం కోసం పోరాడాడని, ఆయన పోరాట స్పూర్తిని ఆదర్శంగా తీసుకొని యువత ముందుకుసాగాలని పిలుపునిచ్చారు.అదే మనం వారికిచ్చే నిజమైన నివాళి అన్నారు. రైతు కూలీ పోరాట సమితి నాయకులు పల్స యాదగిరి మాట్లాడుతూ అమరుడు కామ్రేడ్ ఆరుట్ల శంకర్‌రెడ్డి తన 44 సంవత్సరాల విప్లవ రాజకీయ జీవితంలో 14 సంవత్సరాలు రహస్య జీవితాన్ని కొనసాగించారని ,ఉధ్యమంలో ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొన్నాడని కొనియాడారు.ఆయన జీవితం స్పూర్తిదాయకం అని, ఆయన ప్రజల హృదయాలలో చిరస్థాయిగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో రైతు కూలీ పోరాట సమితి నాయకులు బెల్లి నాగరాజు, బత్తుల గురవయ్య, రాచకొండ మల్లయ్య,సత్యం, లచ్చిరెడ్డి, పుల్లారెడ్డి, వెంకట్‌రెడ్డి,సూర్యనారాయణ, లింగారెడ్డి, రామచంద్రు, బి.వెంకన్న,శంకర్‌రెడ్డి సహచరి ఉపేంద్ర,తదితరులు పాల్గొన్నారు.

# పార్థివ దేహానికి నివాళులర్పించిన మాజీ సీఎల్పీ నేత జానారెడ్డి



**హాలియా, ప్రభాతవార్త. ఫిబ్రవరి 23ః**
అనుముల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకట్‌రెడ్డి మాతృమూర్తి కుందూరు రాములమ్మ అకాల మరణం చెందడంతో శుక్రవారం మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా కుందూరు వెంకట్‌రెడ్డిని, కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించారు. కార్యక్రమంలో మాజీ ఎడమ కాల్వ వైస్‌చైర్మన్ మలిగిరెడ్డి లింగారెడ్డి, జిల్లా జనరల్ సెక్రటరీ కాకునూరి నారాయణగౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ మాలే అరుణసత్యనారాయణరెడ్డి, వెంపటి శ్రీనివాస్, యడవల్లి నరేందర్‌రెడ్డి, చిట్టిపోలుయాదగిరి, రామేశ్వరీ, జూపల్లి శ్రీను, గౌని రాజారమేష్‌యాదవ్, మజార్ మొయినుద్దీన్, పొదిల కృష్ణ, పిల్లి అంజనేయులు, నకిరేకంటి సైదులు, కూన్‌రెడ్డి కృష్ణారెడ్డి, రిక్కల వెంకట్‌రెడ్డి, కుందూరు రాజేందర్‌రెడ్డి, కోట నాగిరెడ్డి, కుందూరు వెంకట్‌రెడ్డి, మదన్‌రెడ్డి, పెంకీసు పాపిరెడ్డి, చిందే లక్ష్మణ్, చింతల వెంకటేశ్వర్లు, శ్యాంసుందర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, శ్రీహరి, నామని సుధాకర్, నల్లబోతు వెంకటయ్య, గౌస్, జానారెడ్డి, గోవర్ధన తదితరులు పాల్గొన్నారు.






## నూతన ఎస్ఐని కలిసిన కాంగ్రెస్ నాయకులు

**కట్టంగూర్, ఫిబ్రవరి 23,ప్రభాతవార్త**
కట్టంగూర్ నూతన సబ్ ఇన్‌స్పెక్టర్‌గా పదవీబాధ్యతలు చేపట్టిన నన్నెపంగ శ్రీనును మాజీ జడ్పీటిసి,ఎంపిటిసి 2 మాద యాదగిరి ఆధ్వర్యంలో పలువురు మాజీ సర్పంచులు, కాంగ్రెస్‌పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాద యాదగిరితోపాటు మాజీ సర్పంచులు అయితగోని నారాయణ, గడుసు సుధీర్‌రెడ్డి,పులిగిల్ల అంజయ్య,బెజవాడ సైదులు, పుట్టా వెంకట్‌రెడ్డి, చిన్నపాక పరశురాములు, నాయకులు గోశిక అంజన్‌కుమార్,మేకల వీరాలాల్, అయితగోని సైదులు తదితరులు పాల్గొన్నారు.



## పికెపల్లి దర్గాలో మాజి మంత్రి ప్రత్యేక ప్రార్థనలు

**చింతపల్లి,23ఫిబ్రవరి,ప్రభాతవార్త:**
మండల పరిధిలోని పికె మల్లేపల్లి గ్రామంలో హజరత్ అబ్బాస్ దర్గా షరీఫ్ ఉరుసు ఉత్సవాలు గత మూడు రోజులుగా అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. దర్గా కమిటి ఆహ్వానం మేరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజి పుష్పలీల శుక్రవారం దర్గాను దర్శించుకుని ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ఈ సందర్భంగా కమిటి నిర్వాహకులు సాదరంగా ఆహ్వానించి శాలువాతో సన్మానించారు. దర్గా ఉత్సవాలు చేపట్టడం చెప్పుకోదగ్గ విషయం అన్నారు.గతంలో తాను పలు మార్లు దర్గాను దర్శించుకోవడం జరిగిందన్నారు.భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తూ కమిటి నిర్వాహకులు కార్యక్రమాలు నిర్వహించడం పట్ల వారిని అభినందించారు.దర్గా అభివృద్ధికి ముందుముందు తనవంతు సహాయ సహకారాలను అందిస్తామని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దర్గా కమిటి నిర్వాహకులు కెవిఎస్ రాజు, దర్గా ముత్తపల్లి మొహమ్మద్ చాంద్ పాషా, మహమ్మద్ షరీఫ్,నిరంజన్,సులేమాన్,కొతతన తిరుమల్ రావులతోపాటు గ్రామ పెద్దలు, మాజి సర్పంచులు,ఎంపిటిసిలు, భక్తులు పాల్గొన్నారు.

## ముత్తమ్మ మృతికి నివాళులరించిన కాంగ్రెస్ నాయకులు

**చిట్యాల, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:**
చిట్యాల పురపాలిక కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జడల ఆదిమల్లయ్య యాదవ్ మాతృమూర్తి జడల ముత్తమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందింది. శుక్రవారం మృతురాలి నివాసంలో కుటుంబ సభ్యులు నిర్వహించిన దశదిన కర్మకు మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్నవెంకట్‌రెడ్డి, టిపిసిసి నాయకులు దైద రవీందర్ స్థానిక నాయకులతో కలిసి హాజరై ముత్తమ్మ చిత్రపటానికి పూలువేసి అంజలి ఘటించారు. ఈకార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రముఖ విద్యావేత్త షేక్ వహీద్ మృతి

**హాలియా, ప్రభాతవార్త. ఫిబ్రవరి 23ః**
గత 30 సంవత్సరాలుగా విద్యారంగంలో విశేష సేవలందించిన హాలియాలోని అక్షయ హైస్కూల్ కరస్పాండెంట్ ప్రముఖ విద్యావేత్త షేక్ వహీద్ అనారోగ్యంతో మృతి చెందారు. అయన విద్యారంగ జీవితంలో ఎంతో మంది విద్యార్థులను ప్రభుత్వ సంస్థ ఉద్యోగులుగా జీవితంలో స్థిరపడే విధంగా తీర్చిదిద్దారు. ఎంతో మంది ఉపాధ్యాయులకు వారి పాఠశాలలో అవకాశాలు కల్పించి వారి ఉపాధికి తోడ్పాటు అందించారు. తెలంగాణ ఉద్యమ సమయంలో అనుముల మండల ప్రైవేటు పాఠశాలలో యజమాన్యం అధ్యక్షుడిగా ఉండి అయన ఉద్యమాన్ని ముందుండి నడిపించారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎన్నికైన ఏకైక ప్రభుత్వ ఉపాధ్యాయుడు వహీద్ కావడం విశేషం. అయన మృతి పట్ల పాఠశాల డైరెక్టర్ బిక్షపతి,



ఉపాధ్యాయులు, విద్యార్థులు వహీద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదే విధంగా మండలంలోని అన్ని పాఠశాలలో అయన మృతి పట్ల సంతాపం తెలియజేశారు.

## వైద్య శిబిరం ఏర్పాటు అభినందనీయం



**చండూరు,రూరల్,23ఫిబ్రవరి,ప్రభాతవార్త**
బొమ్మరబోయిన మల్లయ్య తృతీయ వర్ధంతి సందర్భంగా మండలంలోని కస్తాల గ్రామంలో యశోధ ఆసుపత్రి మలక్ పేట వైద్యులచే ఉచిత వైద్య శిభిరం నిర్వహించడం అభినందనీయం అని ప్రభుత్వ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాజు,ఎస్ఐ సురేష్‌లు అన్నారు. శుక్రవారం ఈ వైద్యశిభిరాన్ని మల్లయ్య సతీమణి బొమ్మరబోయిన జయమ్మ ప్రారంభించగా, డాక్టర్ రాజు, ఎస్ఐ సురేష్,ఆర్ఐ మధు,ఎంపిడివో షఫీలు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ మల్లయ్య తృతీయ వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసిన వైద్యశిభిరంలో గుండె,కళ్లు,౼ గ్రైనిక్,జనరల్, దంత,ఎముకల వ్యాధులకు సంబందించిన వైద్యనిపుణులు పరీక్షలు నిర్వహించి పేద ప్రజలకు వైద్య సేవలు అందించడమే కాకుండా ఉచితంగా మందులు ఇవ్వడం గొప్ప విషయం అన్నారు. మల్లయ్య కుటుంబ సభ్యులు మాట్లాడుతూ యశోధ ఆసుపత్రి వారు ఉచిత వైద్య శిభిరం నిర్వహించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో చండూరు మున్సిపల్ చైర్మన్ తోకల చంద్రకళ వెంకన్న మల్లయ్య కుటుంబ సభ్యులు సైదులు, ప్రేమలత,బొమ్మరబోయిన కేశవులు,నాగార్జున ,రమేష్, శ్రీనిక, రాజు పాల్గొన్నారు.

## దైవభక్తితోనే మానసిక ప్రశాంతత

### మాజీ జడ్పీటిసి మాద యాదగిరి

**కట్టంగూర్,ఫిబ్రవరి 23,ప్రభాతవార్త**



ప్రతి ఒక్కరు దైవభక్తిని కలిగివుండాలని, దైవ చింతనతోనే మానసిక ప్రశాంతత చేకూరుతుందని మాజీ జడ్పీటిసి,ఎంపిటిసి2 మాద యాదగిరి పేర్కొన్నారు.శుక్రవారం మండలకేంద్రంలోని ఇందిరమ్మకాలనీలో సీనియర్ కాంగ్రెస్ కార్యకర్త బొమ్మగాని మహేష్‌గౌడ్ గృహంలో జరిగిన యల్లమ్మ అమ్మవారి పండుగకు మాద యాదగిరి విచ్చేశారు. ఈసందర్భంగా ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపిపి రెడ్డిపల్లి వెంకటమ్మసాగర్, మాజీ ఎంపిటిసి అయితగోని ఝాన్సీ నర్సింహగౌడ్,మిట్టపల్లి శివశంకర్,జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు రెడ్డిపల్లి వీరస్వామి, గోశిక అంజన్‌కుమార్,కుంభం అనిల్‌రెడ్డి,ఐతగోని సైదులు, కొంపెల్లి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## 25న సీనియర్ పురుషుల కబడ్డీ జట్టు ఎంపిక

**హాలియా, ప్రభాతవార్త. ఫిబ్రవరి 23ః**
నాగార్జునసాగర్ హిల్‌కాలనీలో మార్చి 2,3 తేదీల్లో జరిగే రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొనే నల్లగొండ జిల్లా సీనియర్ పురుషుల కబడ్డీ జట్టును ఈనెల 25వ తేదీన హాలియా మున్సిపాలిటీ పరిధిలోని ఇబ్రహీంపేట గ్రామంలో నిర్వహిస్తున్నట్లు నల్లగొండ జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు భూలోకరావు, కర్తయ్యలు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈఎంపికలో క్రీడాకారులు 85 కేజీల బరువు కలిగి ఉండాలని, అసక్తి గల క్రీడాకారులు అధార్ కార్డుతో ఎంపికకు హాజరుకావాలని తెలిపారు.

# దారులన్నీ చల్లూరు యాదాద్రి మేడారం వైపే

**మొదటి జాతరలోనే 50వేలకు మందిపైగా భక్తుల దర్శనాలు**

**వసతులు ఏర్పాట్లపై భక్తులు, నాయకుల అభినందనలు**

**నేడు తల్లి కూతుళ్ళ వనప్రవేశంతో ముగియనున్న జాతర**



**రాజాపేట,ఫిబ్రవరి23,ప్రభాతవార్త :** రాజాపేట మండలంలోని చిన్న మేడారం చల్లూరు యాదాద్రి మేడారం, లక్ష్మక్కపల్లి గ్రామాలలో సమ్మక్క సారలమ్మ జాతర శుక్రవారం జనసంద్రంగా మారింది. కొబ్బరికాయలు కొట్టడం, ఒడిబియ్యం సమర్పణ, తలనీలాలు ఇవ్వడం, బోనాలు సమర్పించడం, నిలువెత్తు బంగారం అందించడం, కోళ్ళ, గొర్రెలు మొక్కులు చెల్లించడం, పసుపు కుంకుమ అందించడం, అమ్మవార్లకు వస్త్రాలు సమర్పించడం, నగదు రూపేనా హుండీలో మొక్కులు చెల్లించడం వివిధ మొక్కులు భక్తులు చెల్లించుకున్నారు. ఉదయం నుండి రాత్రి వరకు వేలాదిమంది భక్తులు రాజాపేట మండలం జాతర్లకు విచ్చేసి ప్రత్యేక పూజలు చేశారు. మొదటిసారి ప్రారంభమైన చల్లూరు యాదాద్రి మేడారం జాతరకు సుమారు 50వేల మంది భక్తులు హాజరు కావడం విశేషం. మాజీ సర్పంచి వంచ వీరారెడ్డితో పాటు మరికొందరు జాతర నిర్వాహకులు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. పొట్టిమర్రి కూడలి ఇబ్రహీంపురం చౌరస్తా నుండి భక్తుల కోసం ఉచిత ఆటో వసతి కల్పించారు. జాతర వద్ద వ్యాపారస్తులకు ఉచితంగా స్థలాల కేటాయింపు సదుపాయం కల్పించి విద్యుత్తు మంచినీరు, మజ్జిగ, వైద్య శిబిరాలు పూర్తిగా ఉచితంగా నిర్వహించారు. పలువురు ప్రముఖులు జాతర సందర్శించగా వారికి నిర్వాహకులు స్వాగతం పలికి సత్కరించారు. జాతర వద్ద అనేక గుడారాలు వెలిశాయి. కుంకుమ భరణిల రూపంలో గద్దలపై నెలకొన్న సమ్మక్క సారలమ్మ తల్లులను తనివి తీర దర్శించుకున్న భక్తులు ఎంతో సంతోషం వ్యక్తం చేశారు. కోరిన కోర్కెలు తీర్చే కోయబిడ్డలు, దయగల తల్లులు అయిన జగమేలే సమ్మక్క సారలమ్మల దర్శనం కోసం చల్లూరు గ్రామానికి పుట్ట పగలి చీమలు వచ్చినట్లుగా, అన్ని దారుల నుండి భక్తజన సందోహం జాతర వద్దకు చేరుకుంది. కల్లు సాకలు, శివసత్తుల శిగాలు, చిందులేసే యువకులు డప్పు వాయిద్యాల మైకుల ద్వారా పాటలు జై సమ్మక్క, జై సారలమ్మతో అమ్మవార్లను కొలుస్తూ జాతర సాగింది. పోలీసులు సంబంధిత అధికారులు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా తగు చర్యలు తీసుకున్నారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు అద్దం పట్టే అన్ని వర్గాల కులాల ఐక్యతకును చాటిచెప్పే విధంగా చల్లూరు యాదాద్రి మేడారం జాతర కొనసాగిందని మాజీ సర్పంచి వంచ వీరారెడ్డి, తోటి నిర్వహకులు సంతోషం వ్యక్తం చేస్తూ సహకరించిన పాల్గొన్న వారందరికీ ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పారు.

# చెక్ డ్యాం పూర్తి చేయిస్తా

**- అక్రమ ఇసుక రవాణా అడ్డుకుంటా - తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు**



**మోత్కూర్,ఫిబ్రవరి23,ప్రభాతవార్త :** బిక్కేరు వాగులో చెక్ డాంలు పూర్తి చేసి ఈ వాగులో అక్రమ ఇసుక రవాణా జరుగకుండా అడ్డుకుంటానని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. శుక్రవారం తన స్వగ్రామమైన ధర్మారం గ్రామంలో కౌలు చేస్తున్న వ్యవసాయ క్షేత్రానిన పరిశీలించి ప్రక్కనే ఉన్న బిక్కేరు వాగులో చెక్ డ్యాం పనులను పరిశీలించారు. వాగులో ఇసుక రవాణా కోసం వేసిన రోడ్డును చూసి ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలు గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఇసుక రవాణాను చూసి ఇటీవల జరిగిన ఎన్నికల్లో తుంగతుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని అయిన నన్ను అత్యధిక మెజారిటీతో గెలిపించారని అన్నారు. వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రజలకు రుణపడి ఉంటూ ఈ ప్రాంత వనరులను కాపాడుతామన్నారు. తదనంతరం గ్రామంలో అభివృద్ధిపై పరిశీలించారు. గ్రామంలో సిసిరోడ్డు, మురుగు కాల్వలు, పాఠశాల వసతులు, ఐకేపీ నిర్వహణకు స్థలం పరిశీలించారు. గ్రామస్తులను ఆప్యాయంగా పలుకరిస్తూ యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అధికారులతో సమీక్షించారు. ఈ కార్యక్రమంలో రైతులు, అధికారులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పాత్రికేయులు ఎంసీఎంసీపై అవగాహన కలిగి ఉండాలి

**- లోకసభ ఎన్నికల నేపథ్యంలో ఎంసీఎంసీపై శిక్షణా కార్యక్రమం నిర్వహణ**

**ప్రభాతవార్త, సూర్యాపేట :** జిల్లాలో లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో పాత్రికేయ ప్రతినిధులు ఎంసీఎంసీపై పూర్తి స్థాయి అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ ఆదేశాల మేరకు శుక్రవారం ఎన్నికల విభాగం పర్యవేక్షకులు శ్రీనివాస రాజు ఆధ్వర్యంలో ఎంసిఎంసిపై ప్రింట్ అండ్ ఎలాక్ట్రానిక్ మీడియాకి ప్రతినిధులకు రాష్ట్ర స్థాయి మాస్టర్ ట్రైనర్స్ వి.రమేష్, పి.వెంకటేశ్వర్లు, సిహెచ్.శ్రీనివాస్‌లతో శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా దినపత్రికలలో పెయిడ్ న్యూస్, ఎలక్ట్రానిక్ మీడియా, కేబుల్ నెట్ వర్క్ ప్రకటనలు కమిటీ పరిశీలిస్తోందని అన్నారు. అదేవిధంగా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు 3 రోజులు ముందుగా, గుర్తింపు లేని పార్టీలు 7 రోజుల ముందు ప్రకటన కొరకు అనుమతి తీసుకోవాలన్నారు. రోజువారీ వచ్చే ప్రకటనలను ఎన్నికల రేట్ల ప్రకారంగా అంచనా వేసి తదుపరి చర్యలు తీసుకుంటారు. అభ్యర్థి నామినేషన్ వేసిన రోజు నుండి ఖర్చులను షాడో రిజిస్టర్ నందు నమోదు చేస్తారు. స్వీప్ కార్యక్రమం ద్వారా ఎన్నికల గురించి ప్రజలలో అవగాహన కల్పించాలని, ఎగ్జిట్ పోల్ ఎన్నికలకు ముందు 48 గంటలలోపు ప్రచురణ చేయరాదు. పోలింగ్‌కి రెండు రోజుల ముందు వార్త పత్రికలలో ప్రచురించే ప్రకటనల కొరకు ముందస్తు ప్రి సర్టిఫికేషన్ అనుమతి తీసుకోవాలి. వాస్తవ వార్తలను మాత్రమే ప్రచురించాలి. ఊహజనీత వార్తలను పత్రికలలో, ఎలక్ట్రానిక్ మీడియాలో ప్రచురించకూడదని, తదుపరి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఎంసీఎంసీ విధివిధానాలపై వివరించారు. ఈ సమావేశంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# రాజగోపాల్‌రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలి

**- హోమం చేసిన గ్రామస్తులు**

**మునుగోడు,23ఫిబ్రవరి,ప్రభాతవార్త:** మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి మంత్రి పదవి రావాలంటూ మండల పరిధిలోని చీకటిమామిడి గ్రామంలో సీతారామ దేవాలయంలో శుక్రవారం గ్రామస్తులతో కలిసి డిసిసిబి డైరెక్టర్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి హోమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉధ్యమ సమయంలో అనేక పోరాటాలు చేసి రాష్ట్ర ఏర్పాటులో కీలక పాత్ర పోషించిన రాజగోపాల్‌రఎడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని అధిష్టానాన్ని కోరారు. మునుగోడు అభివృద్ధికి అహర్నిషలు కష్టపడుతున్న ఆయనకు మంత్రి పదవిఇచ్చి ఈ ప్రాంత ప్రజల కోరిక నెరవేర్చాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ఎంతో కృషి చేశారని గుర్తు చేశారు. మునుగోడు ప్రాంతానికే కాకుండా జిల్లా అభివృద్ధికి, రాష్టానికి ఆయన సేవలు అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ మేకల మల్లయ్య, మాజి సర్పంచ్ పాలకూరి యాదయ్య, మాజి డైరెక్టర్ తాటికొండ సైదులు, నాయకులు అనంత లింగస్వామి, ఎరుకొండ అంజయ్య, పోలగోని ప్రకాష్, జీడిమడ్ల ధర్మయ్య, రడం వెంకన్న, పగిళ్ల నగేష్, మారగోని నర్సింహ ఎస్కె ముస్తఫా, బోయపల్లి యాదగిరి, గ్రామస్తులు , తదితరులు పాల్గొన్నారు.

# నేడే స్వామి వారి తిరుకళ్యాణం

**భక్తిశ్రద్ధలతో బ్రహ్మోత్సవాలు**







**నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:** శ్రీ మహావిష్ణువు స్వయంభువుగా వెలిసి భక్తుల కొంగుబంగారంగా విరాజిల్లుతున్న హరిహర క్షేత్రం గోపలాయిపల్లి శ్రీశ్రీ వారిజాల వేణుగోపాలస్వామి దేవాలయ వార్షిక బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఈ నెల 20 నుండి 29 వరకు కొనసాగే ఉత్సవాలలో ముఖ్యమైన శ్రీ స్వామి అమ్మవార్ల తిరుకళ్యాణోత్సవం నేడు అంగరంగవైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ అనువంశిక ధర్మకర్త కోమటిరెడ్డి మోహన్ రెడ్డి దంపతులు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని కోరారు. ఉత్సవాలలో భాగంగా శుక్రవారం ఉదయం చాత్మర. అంకురార్పణ, హోమములు, మధ్యాహ్నం ధ్వజారోహణ (గరుడముద్ద), సాయంత్రం హోమము, భేరీపూజ, దేవతాహ్వానము, బలిహరణములు నిర్వహించారు. కళ్యానోత్సవం అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ ఉంటుందని తెలిపారు.

# నేడు డిప్యూటీ సీఎం, మంత్రుల పర్యటన

**ప్రభాతవార్త, సూర్యాపేట :** నేడు రాష్ట్ర డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమధ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఆర్ అండ్ బీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిలు మిర్యాలగూడ, సూర్యాపేట జిల్లాలో పర్యటించనున్నారు. హైద్రాబాద్ నుండి హెలికాప్టర్‌లో బయలుదేరి మిర్యాలగూడ చేరుకుంటారు. అక్కడ యాదాద్రి పవర్‌ప్లాంట్‌ను సందర్శిస్తారు. అనంతరం హుజూర్‌నగర్ నియోజకవర్గం మేళ్ళచెరువు చేరుకుంటారు. చింతలపాలెం మండలం నక్కగూడెం గ్రామంలో ఎత్తిపోతల పథకానికి శంకుస్థాపన చేస్తారు. ఆ తరువాత దొండపాడు గ్రామానికి చేరుకుంటారు. రూ.400ల కోట్ల పెట్టుబడితో నిర్మిస్తున్న ఇన్నోవెర ఫ్యాక్టరీ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారు. కందిబండ గ్రామంలోని చెన్నకేశవస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మేళ్ళచెరువు మై హోం సిమెంట్ ఫ్యాక్టరీకు వెళ్తారు. కొంత సేపు అక్కడ విశ్రాంతి తీసుకున్న అనంతరం తిరిగి హెలికాప్టర్‌లో హైద్రాబాద్ వెళ్ళనున్నారు. మంత్రుల పర్యటనలో భాగంగా ఏర్పాట్లను శుక్రవారం కలెక్టర్ ఎస్.వెంకటరావు, ఎస్పీ రాహుల్‌హెగ్డే పరిశీలించారు. చింతలపాలెం మండలంలో ఏర్పాట్లను సమీక్షించి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. రాష్ట్ర మంత్రులు వస్తున్నందున పార్టీ శ్రేణులు, నాయకులు కార్యక్రమ విజయవంతంపై దృష్టి సారించారు.

# తెగుళ్ళతో రైతుల ఆందోళన

**నడిగూడెం, ఫిబ్రవరి23, ప్రభాతవార్త :** వాతావరణంలో మార్పుతో తీవ్ర వర్షాభావ పరిస్థితుల కారణంగా మండలంలో సాగు చేసిన వరిపైర్లకు తెగుళ్ళు సోకడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ యాసంగిలో నిర్ధేశించిన ఎకరాల్లో వరి సాగు చేయలేదు. వందల ఎకరాలు బీడులుగా ఉన్నాయి. భూగర్భ నీటిమట్టం అడుగంటడంతో బోర్లు, బావుల నుండి పూర్తి స్థాయిలో వరి పైర్లకు నీరు అందని పరిస్థితి నెలకొంది. దీంతో వరి పైర్లు ఎండిపోతున్నాయి. అగ్గి తెగులు, పాముపొడ, బాక్టీరియా, తదితర తెగుళ్ళు సోకడంతో రైతులు వివిధ రకాల మందులను పిచికారి చేస్తున్నప్పటికి ప్రయోజనం లేకుండా పోతుంది. తెగుళ్ళు అదుపులోకి రావడం లేదు. పంట దిగుబడి తగ్గే అవకాశాలు కనిపిస్తున్నాయి. వ్యవసాయ శాఖ అదికారులు క్షేత్ర పర్యటన నిర్వహించి రైతులకు సూచనలు, సలహాలు ఇస్తున్నప్పటికి వాతావరణంలో మార్పుతో తెగుళ్ల అదుపులోకి రావడం లేదు. ఈ యాసంగిలో వరి దిగుబడి తగ్గుతుందని, పెట్టిన పెట్టుబడి కూడా పూడే పరిస్థితి లేదని, అప్పుల పాలు అవ్వక తప్పదని రైతులు ఆందోళణ చెందుతున్నారు. సాగర్ ఎడమ కాలువ నీరు కూడా అందకపోవడంతో రైతులు ఆశలు వదులుకున్నారు. ఆశించిన పంట దిగుబడి వస్తుందనే నమ్మకాన్ని రైతులు కోల్పోయారు. ఈ ఏడాది వానాకాలం, యాసంగి, వరి సాగు రైతులకు కలిసి రాలేదు.


జగజ్జననికి..
జననీరాజనం
జనజాతర
సందోహం

# నేడు శ్రీశ్రీశ్రీ సీతారామ సమేత లక్ష్మణ, అంజనేయ స్వామి విగ్రహా ప్రతిష్ట మహోత్సవాలు

## -అలయ కమిటి చైర్మన్ పాతునూరి వెంకటేశ్వర్లు

చిల్లాపురం(మిర్యాలగూడరూరల్) ఫిబ్రవరి 23 ప్రభాతవార్త

మిర్యాలగూడ మండలం చిల్లాపురంలో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ సీతారామ సమేత, అంజనేయ, గణపతి, శ్రీరధ్వజ, విగ్రహ,యంత్ర ప్రతిష్ట మహోత్సవాలు ఈనెల 24 నుండి 26 వరకు నిర్వహిస్తున్నట్లు శ్రీసీతారామ లక్ష్మణ అంజనేయస్వామి అలయ చైర్మన్ పాతునూరి వెంకటేశ్వర్లు తెలిపారు. శుక్రవారం స్థానికంగా అయన మాట్లాడుతూ ఈనెల 24 ఉదయం నుండి సాయంత్రం వరకు వివిధ పూజ మహోత్సవాలు, సాయంత్రం 7గంటలకు శ్రీ నటరాజ సంగీత నృత్యా కళాపీఠం, చిల్లాపురం శ్రీరామ కళానాట్యమండలి అధ్వర్యంలో మారేళ్ల వేణుగోపాలశర్మ నేతృత్వంలో భరత నాట్య ప్రదర్శన, 25న విఘ్నేశ్వపూజ,పంచామృతాభిషేకాలు, సాయంత్రం బలిహారణ, సీతారామచంద్రస్వామి, విగ్రహాల ప్రతిష్ట ఊరేగింపు, తారకరామ మూలమంత్రహోమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అదే విధంగా అనుముల వెంకటేశ్వరశర్మ, శరత్‌కుమార్‌శర్మల వేదమంత్రోత్సవాల మధ్య విగ్రహ ప్రతిష్ట మహోత్సవం నిర్వహించడం జరుగుతుందని, అనంతరం భక్తులకు మధ్యాహ్నం అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో గౌరవ అధ్యక్షులు పాతునూరి అంజయ్య, అలయ కమిటి ఉపాధ్యక్షులు కోట్ల శ్రీనివాస్‌రెడ్డి, ప్రధానకార్యదర్శి జానపాటి శ్రీను, కార్యదర్శి అనుముల శ్రీనివాస్‌రెడ్డి, కోశాధికారి మల్లికంటి రేణుబాబు, పెదరామలింగయ్యగౌడ్, బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, అనుముల సైదయ్య, మల్లికంటి వెంకటేశ్వర్లు, మోదాల బాలయ్య, బొడ్డుపల్లి లక్ష్మీనారాయణ, చిలిపిరెడ్డి లింగారెడ్డి, జానపాటి విక్రమ్, కంచనపల్లి శ్రీనివాస్, సైదాచారి, సైదులు తదితరులు పాల్గొన్నారు.




## పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌నే ప్రధాన పోటీ

### బిజెపి రాష్ట్ర నాయకులు నర్సింహ్మరెడ్డి

మిర్యాలగూడ, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త

త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణలో బిజెపి, కాంగ్రెస్ పార్టీల మధ్యనే పోటీ ఉంటుందని, ఈ ఎన్నికల తర్వాత బిఆర్ఎస్ పార్టీ నామ రూపాలు లేకుండా పోతుందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నూకల నర్సింహ్మారెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక బృందావన్‌గార్డెన్‌లో బిజెపి విజయ సంకల్పయాత్ర సన్నాహాక సమావేశంలో పాల్గొన్న అనంతరం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో అయన మాట్లాడుతూ ప్రధాని మంత్రి నరేంద్రమోడి పాలనలో దేశం ఎంతో అభివృద్ధి జరుగుతుందని, ఈ దేశంలో మోదీ నాయకత్వాన్ని మరోసారి బలపరిచేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ప్రపంచ దేశాలన్నీ నరేంద్రమోడీ వైపు చూస్తున్నాయన్నారు. తెలంగాణ ప్రజలు మరోసారి నరేంద్రమోడీ అధికారంలోకి రావాలని కోరుకుంటున్నారని, తెలంగాణ రాష్ట్రంలోని 17 పార్లమెంట్ నియోజకవర్గాలను ఐదు క్లస్టర్లుగా ఏర్పాటు చేసి బిజెపి విజయ సంకల్పయాత్రను చేపట్టడం జరుగుతుందన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేందుకు కేంద్రం అనేక నిధులు కేటాయిస్తే బీఆర్ఎస్ ప్రభుత్వం ఆ నిధులను దారిమళ్లించారని ఆరోపించారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి 400 సీట్లకు పైగా గెలుపొందాలనే లక్ష్యంతో ముందుకు



వెళ్తుండగా వీటిలో 370 సీట్లు బిజెపికి పార్లమెంట్ సీట్లు వస్తాయన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 10 నుండి 12 పార్లమెంట్ సీట్లు బిజెపి గెలుచుకోవడం ఖాయమన్నారు. ఈనెల 28న దేవరకొండ నియోజకవర్గంలోని డిండిలో ప్రారంభమయ్యే బిజెపి విజయసంకల్పయాత్రకు రాష్ట్ర పార్టీ అధ్యక్షులు కిషన్‌రెడ్డి హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర నాయకులు సాధినేని శ్రీనివాస్‌రావు,అసెంబ్లీ కన్వీనర్ భాణావత్ రతన్‌సింగ్‌నాయక్, యాత్ర కో-ఆర్డినేటర్, బిజెపి ఎస్సి మోర్చా రాష్ట్ర కార్యదర్శి పోతేపాక సాంబయ్య, దళితమోర్చా రాష్ట్ర అధికారప్రతినిధి ఎడ్ల రమేష్, బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కొండేటి సరిత, నాయకులు పురుషోత్తంరెడ్డి, బంటు సైదులు, తుమ్మల హన్మంతరెడ్డి, మదన్‌మోహన్, జవ్వాజి సత్యనారాయణయాదవ్,అభి, మచ్చ ఏడుకొండలు,విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## శాస్త్రీయ అవగాహన లేకుండా తప్పుడు ప్రచారం చేయడం సరైంది కాదు

### డాక్టర్ రవీందర్‌రెడ్డి

మిర్యాలగూడ,క్రైం, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త



శాస్త్రీయ అవగాహన లేకుండా తమ అసుపత్రిపై తప్పుడు ప్రచారం చేయడం సరైంది కాదని, రోగులకు చికిత్స అందించడంలో తాము ఎలాంటి తప్పు చేయడం లేదని, నిరూపిస్తే ఏ శిక్షకైనా సిద్ధంగా ఉన్నామని పట్టణంలోని రివర్‌హాస్పిటల్ ఎండి డాక్టర్ రవీందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానికంగా అయన విలేకర్లతో మాట్లాడుతూ దాదాపు 8 నెలల క్రితం చావుబతుకుల మధ్య గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతూ మిర్యాలగూడ మండలం అవంతీపురంకు చెందిన ప్రవీణ్‌కుమార్ అనే వ్యక్తి జాయిన్ అయ్యాడని, అతనికి గుండెలోని హోల్స్ మూసుకపోవడంతో రెండు సెట్టింగ్స్‌లో నాలుగు స్టంట్‌లు వేశామన్నారు. ఎల్‌డిడ రక్తనాళంలో రెఫ్యూజ్ డిసిజ్ ద్వారా పూర్తిగా చెడిపోవడంతో అక్కడ స్టంట్ వేయడం కుదరలేదని, అయినప్పటికీ రోగి ప్రాణాలు కాపాడేందుకు అత్యంత ఖర్చుతో కూడిన ఐవస్ మిషన్ ద్వారా ట్రిట్మెంట్ అందించామన్నారు. నెల రోజుల తర్వాత మరొకసారి అసుపత్రికి వచ్చినప్పుడూ పోబా ట్రిట్మెంట్ ఉచితంగా చేసి పంపించామని, కాగా 8 నెలల తర్వాత స్టంట్‌లు వేయ్యకుండానే తమ వద్ద డబ్బులు గుంజారంటూ నిరాధారణమైన ఆరోపణలు చేయడం సరైంది కాదన్నారు. ట్రీట్మెంట్‌కు సంబంధించి రికార్డెడ్ సిడి తమ వద్ద ఉందని, ప్రపంచంలోని ఏ కార్డియాలాజిస్ట్ ద్వారా అయినా పరిశీలించుకోవచ్చని తెలిపారు. చికిత్సలో తమ వద్ద ఎలాంటి తప్పు జరగలేదని, ఎక్కడైనా నిరూపించేందుకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు. తమ అసుపత్రిపై బురద చల్లేందుకు కొంతమందితో కలిసి మీడియాలో తప్పుడు ప్రచారం చేయడం తగదన్నారు. ఇలాంటి తప్పుడు ప్రచారాలను ప్రజలు నమ్మొద్దని కోరారు.

## కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

మిర్యాలగూడ, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త

కార్మికుల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని నూతనంగా ఎన్నికైన ఐఎన్‌టియుసి నియోజకవర్గ యూత్ అధ్యక్షులు వంటేపాక విక్రమ్ అన్నారు. శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్), ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు అంబటి సోమయ్యతో కలిసి నియోజకవర్గ అధ్యక్షులుగా ఎన్నికైన వంటేపాక విక్రమ్‌కు నియామకపత్రాన్ని అందజేశారు. అనంతరం విక్రమ్ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన ఐఎన్‌టియుసి జాతీయ అధ్యక్షులు డాక్టర్ సంజీవరెడ్డి, జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి, యరగాని నాగన్నగౌడ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో




ఐఎన్‌టియుసి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నూకపంగ నాగయ్య, విశాఖ ఐఎన్‌టియుసి నాయకులు అల్లుబెల్ల కృష్ణారెడ్డి, ఎస్‌కె అఫ్జల్, పి.నగేష్ తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా గోమాత పూజ

హుజూర్‌నగర్‌రూరల్ ఫిబ్రవరి 23 ప్రభాతవార్త



మండలపరిధిలోని బూరుగడ్డ గ్రామంలో వేంచేసియున్న శ్రీఆదివరాహ లక్ష్మినర సింహ వేణుగోపాలస్వామి దేవాలయంలో శుక్రవారం గోమాతకు గోపూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో ఎంపి లక్ష్మణ్‌రావు మాట్లాడుతూ దేవాలయంలో ప్రతి శు క్రవారం గోమాతకు దాతల సహకారంతో ఘనంగా పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ గోపూజకు సహకరించిన మంత్రి ప్రగడ వంశీ శరత్, కొత్తకొండ సుదర్శన్‌రావు, ఆరెల్లి రామకృష్ణగౌడ్, పోగంటి రంగరామానుజన్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు ముడుంబై హరీష్‌కుమారాచార్యులు, ముడుంబై వ , అశోక్, బ్రహ్మం, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## సంత్‌సేవాలాల్ జయంతిని విజయవంతం చేయాలి

మిర్యాలగూడ, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త

ఈనెల 24న మిర్యాలగూడలో జరగనున్న సంత్‌సేవాలాల్ జయంతి ఏర్పాట్లను మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్), డిసిసి అధ్యక్షుడు శంకర్‌నాయక్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ధీరావత్ స్కైలాబ్‌నాయక్‌లు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంత్‌సేవాల్ జయంతికి బంజారా నాయకులు, ఉద్యోగ, ఉపాధ్యాయులు,మహిళలు, విద్యార్థులు, యువకులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి బంజారా భవన్ వరకు ర్యాలీ, బంజారా మహిళల వేషాధారణ, డప్పువాయిద్యాలు, కోలాట బృందంచే కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రవితేజ, నాగునాయక్, సిద్ధునాయక్, దశరథనాయక్, సీతారాంనాయక్, మాన్యానాయక్, పాచ్యనాయక్, రాకేష్, మంగ్యానాయక్, జబ్బార్ తదితరులు పాల్గొన్నారు

## అత్మ ఉద్యోగులను వ్యవసాయ శాఖలో విలీనం చేయాలి

మిర్యాలగూడ, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త



అత్మ ఉద్యోగులను వ్యవసాయశాఖలో విలీనం చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని తెలంగాణ అత్మస్టాఫ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అడావత్ కృష్ణనాయక్ కోరారు. తెలంగాణ అత్మస్టాఫ్ అసోసియేషన్ యూనియన్ అధ్వర్యంలో ముద్రించిన డైరీని శుక్రవారం రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, అచార్య కోదండరాంల చేతులమీదుగా అవిష్కరింప చేశారు. అనంతరం అయన మాట్లాడుతూ వ్యవసాయశాఖకు అనుబంధంగా 12 సంవత్సరాలుగా అత్మలో పనిచేస్తున్న తమకు ఇంక్రిమెంట్, పిఆర్సి ఇవ్వడం లేదన్నారు. మణిపూర్ సిక్కిం తరహాలో ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. ప్రధానకార్యదర్శి ఎం.సురేందర్‌రెడ్డి, ట్రెజరర్ జ్యోతిలక్ష్మి, వైస్ ప్రెసిడెంట్ అపర్ణరెడ్డి, సాయిచరణ్, రవీందర్, వినోద్, స్పందన, జయంతి, కిరణ్, అత్మ ఉద్యోగులు పాల్గొన్నారు.

# సమయపాలన పాటించకపోతే చర్యలు తప్పవు

## డిప్యూటి సీఈవో శిరీష

మోతె,23ఫిబ్రవరి,(ప్రభాతవార్త):

అధికారులు సమయపాలన పాటించకపోతే చర్యలు తప్పవని డిప్యూటి సిఈవో శిరీష అన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఆ సమయంలో అధికారులు ఎవరూ విధులకు హాజరు కాకపోవడంతో అసహనం వ్యక్తం చేశారు.అనంతరం అధికారులు ఇష్టానుసారంగా వచ్చి, ఆలస్యానికి కారణాలు పొంతనలేకుండా ఉండటంతో ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. పిఆర్ఏఈ గత మూడు రోజులుగా హాజరు రిజిస్టర్లో సంతకం చేయకపోవడంతో ఎంపిడివోను వివరణ అడిగారు.జూనియర్ అసిస్టెంట్ అరగంట లేటుగా రావడంతో రిజిస్టర్లో ఆబ్సెంట్ వేశారు. ఎంపిడివో గురువారం హాజరు రిజిస్టర్లో సంతకం చేయకపోవడంతో కార్యాలయానికి వచ్చిన వెంటనే సంతకం చేయడం తెలియదా అని డిప్యూటి సిఈవో మందలించారు. కార్యాలయంలో మూమెంట్ రిజిస్టర్ ఆగ్రహం వ్యక్తంచేశారు.సిబ్బంది ప్రతి ఒక్కరూ రిజిస్టర్లో సంతకం పెట్టి క్షేత్రస్థాయిలో డ్యూటీకి వెళ్ళేటప్పుడు మూమెంట్ రిజిస్టర్లో తప్పక నమోదు చేయాలన్నారు. గ్రామాలలో ఉపాధిహామి కూలీలకు ప్రతి



ఒక్కరికి పని కల్పించేవిదంగా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని అన్నారు. నర్సరీలో ఏ మొక్కలు పెంచుతున్నారని అడిగి తెలుసుకున్నారు. కార్యాలయంలో సిబ్బంది సమయ పాలన పాటించకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తే చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు.కార్యాలయంలో తప్పకుండా రికార్డులు మెయింటైన్ చేయాలని ఎంపిడివోకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో హరిసింగ్ నాయక్, ఏపివో నగేష్, ఉపాధిహామి సిబ్బంది ఉన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగికి బదిలీ సహజం

## ఎంపిపి భూరెడ్డి కళావతి సంజీవరెడ్డి

నూతనకల్,23ఫిబ్రవరి,(ప్రభాతవార్త):

ప్రభుత్వ ఉద్యోగికి బదిలీ సహజం అని ఎంపిపి భూరెడ్డి కళావతి సంజీవరెడ్డి,జెడ్పీటిసి కందాల దామోదర్‌రెడ్డిలు అన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో ఇటీవల ఎంపిడివోగా ఇక్కడి నుండి బదిలీ అయిన ఇందిరాను ఘనంగా సన్మానించారు.గత 5 సంవత్సరాలుగా మండల ప్రజలకు చేసిన సేవలను గుర్తు చేశారు.అనంతరం పంచాయతీ కార్యదర్శులు,ఉపాధిహామి సిబ్బంది, మాజి సర్పంచులు ,ఎంపిటిసిలు వేరువేరుగా శాలువాలతో ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు.ఈ కార్యక్రమంలో ప్రస్తుత ఎంపిడివో సునీత,ఏపివో శ్రీరాములు, పిఆర్ ఏఈ లావణ్య, సర్పంచుల ఫోరంమండల మాజి అధ్యక్షుడు చూడి



లింగారెడ్డి,మాజి సర్పంచులు కొంపల్లి రాంరెడ్డి, మరాటీ రామస్వామి,బొల్లేపల్లి అశోక్, ఎంపిటిసిలు పన్నాల రమా మల్లారెడ్డి, గుర్రం సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శులు,ఉపాధిహామి సిబ్బంది, మాజి సర్పంచులు, ఎంపిటిసిలు ,తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక సమ్మక్క సారమ్మ జాతర

## .నిలువెత్తు బంగారం(బెల్లం) సమర్పిస్తున్న భక్తులు

## తెలుగు రాష్ట్రాలనుండి అధిక సంఖ్యలో

## తరలివచ్చిన మహిళా కోలాట బృందం

పెన్‌పహాడ్,23ఫిబ్రవరి,(ప్రభాతవార్త):

మండలంలోని గాజుల మల్కాపురం గ్రామ శివారులో కొండల మధ్య కొలువదీరిని కొంగు బంగారం, గిరిజనుల వన దేవతలైన సమ్మక్క సారలమ్మ జాతర శుక్రవారం మూడో రోజుకు చేరుకుంది.ఈ సందర్భంగా ఆలయ ప్రాంగనం భక్తులతో పోటెత్తింది. కాగా మొక్కుబడులలో భాగంగా నిలువెత్తు బంగారం(బెల్లం)ను భక్తులు సమర్పించారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా మహిళా కోలాట ప్రదర్శన ఆలయంవద్ద ఆకర్షణగా నిలివాయి.రెండు రాష్ట్రాల స్థాయి డాన్స్ బేబి డాన్స్ , మహిళా కోలాటాల పోటీలు భక్తులను ఆకట్టుకున్నాయి. ఆలయ కమిటి నిర్వాహకులు జాతరకు విచ్చేసిన మహిళా కోలాట బృందాలకు, డాన్స్ బేబి డాన్స్ క్రీడాకారులకు భోజన వసతి, త్రాగునీటి వసతి కల్పించారు.కోలాట బృందం ఆర్గనైజర్లు క్రీడలను క్రమ పద్దతిలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి చైర్మన్ నాతాల వెంకట్‌రెడ్డి, మాజి సర్పంచులు బండి



ధనమ్మ రామ్మూర్తిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మామిడి వెంకన్న, బెల్లంకొండ శ్రీరాములు,బండి మధుసూదన్‌రెడ్డి,బండి రవీందర్‌రెడ్డి, గుత్తికొండ రాంరెడ్డి,కుందూరి వెంకట్‌రెడ్డి,దేవిరెడ్డి రాంరెడ్డి, బొల్లికొండ వీరాస్వామి,దేవిరెడ్డి మధుసూదన్‌రెడ్డి,బచ్చుకనఊరి జానయ్య, వరకాల అంజయ్య, కోలాట బృందం ఆర్గనైజర్లు దేవిరెడ్డి మధుసూదన్‌రెడ్డి,సందీప్‌రెడ్డి,బండి సతీష్‌రెడ్డి,బాల ప్రవీణ్‌రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి లక్ష్మితిరుపతమ్మ గోపయ్య స్వాముల జాతర

## ముస్తాబైన స్వామి విగ్రహాలు

## తెలుగు రాష్ట్రా స్థాయి కబడ్డి క్రీడలు

పెన్‌పహాడ్,23ఫిబ్రవరి,(ప్రభాతవార్త):

మండలంలోని చీదెళ్ల గ్రామంలో భక్తులకు కొలువై ఉన్న లక్ష్మితిరుపతమ్మ గోపయ్య స్వాముల జాతర నేటి నుండి ఈ నెల 29 వరకు నిర్వహించనున్నారు. ఈ గ్రామంతో పటు పరిసర గ్రామాలైన తంగేళ్లగూడెం, చెట్ల ముకుందాపురం,రామన్నగూడెం గ్రామాలలో కూడా ఈ జాతర ఘనంగా నిర్వహించనున్నారు. చుట్టుపక్కల మండలాలలనుండి భక్తులు భక్తులు భారీ సంఖ్యలో తరలిరానున్నారు.ఈ సందర్భంగా తెలుగు రాష్ట్రాల స్థాయి ఇన్విటేషన్ కబడ్డి క్రీడలు,నెల్లూరి బృందంచే డాన్స్ బేబి డాన్స్ కార్యక్రమాలు చేపట్టనున్నట్లు,భక్తులకు అన్నిరకాల సౌకర్యాలు కల్పిస్తున్నట్లు



ఆలయ కమిటి చైర్మన్ మోదు మధుసూదన్‌రెడ్డి తెలిపారు.ఈ జాతరలో స్వామివారి కళ్యాణం,వివిద పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నారు. అదేవిదంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు,క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటి నిర్వాహకులు తెలిపారు.

# సూర్యాపేట వార్త

# బిటి రోడ్డు పరిశీలన

మోతె,23ఫిబ్రవరి,(ప్రభాతవార్త):



మండల పరిధిలోని సిరికొండ నుండి బురకచర్ల వరకు వేసిన బిటి రోడ్డు పనులను శుక్రవారం జిల్లా క్వాలిటీ కంట్రోల్ అధికారులు పరిశీలించారు. రెండుకోట్లకు పైగా నిధులతో బిటి రోడ్డు నిర్మాణం చేపట్టారు. ఈ రహదారిపై అధికారులు అక్కడక్కడా గుంటలు తీసి క్వాలిటీ కంట్రోల్ అధికారులు రోడ్డు నాణ్యత ప్రమాణాలు పరిశీలించారు.

# డ్వామా పిడికి ఘన సన్మానం

మోతె,23ఫిబ్రవరి,(ప్రభాతవార్త):



సూర్యాపేట జిల్లా అగ్రోస్ రైతు సేవా కేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కలెక్టరేట్‌లో నూతనంగా ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన డ్వమా పిడి మధుసూదన్ రాజును అగ్రోస్ రైతు సేవా కేంద్రం సభ్యుడు కాకి శశిరెడ్డి శాలువాతో ఘనంగా సన్మానించి బొకె అందజేశారు. ఈ సందర్భంగా శశిరెడ్డి మాట్లాడుతూ అగ్రోస్ రైతు సేవా కేంద్రాలకు సహకరించాలని కోరారు.ఆయన వెంట రైతు సేవా కేంద్రం సభ్యులు ఉన్నారు.

# ఎస్ఐని సన్మానించిన బిఆర్ఎస్ నాయకులు

నూతనకల్,23ఫిబ్రవరి,(ప్రభాతవార్త):



మండల ఎస్ఐని బిఆర్ఎస్ పార్టీ నాయకులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం వారికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మున్న మల్లయ్యయాదవ్,ప్రధాన కార్యదర్శి బత్తుల సాయిలు గౌడ్,నాయకులు భూరెడ్డి సంజీవరెడ్డి, చూడి లింగారెడ్డి,బద్దం ప్రశాంత్‌రెడ్డి,బత్తుల విద్యాసాగర్,బత్తుల విజయ్,కొప్పర్ల బాబు ,తదితరులు ఉన్నారు.

## రాజాపేటలో అదనపు కలెక్టర్ సందర్శన

### -గడికోట, గ్రామపంచాయతీ, తహసిల్దార్ కార్యాలయం, చిన్న మేడారంలను సందర్శించిన వీరారెడ్డి

*రాజాపేట,ఫిబ్రవరి23,ప్రభాతవార్త :*

యాదాద్రి భువనగిరి జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) వీరారెడ్డి శుక్రవారం రాజాపేట మండలంలో చిన్న మేడారం దేవాలయాన్ని సందర్శించారు. ఆ తర్వాత రాజాపేట గ్రామపంచాయతీ నందు రికార్డులను పరిశీలించారు. తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు. చారిత్రాత్మక గడికోటను సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. రాజాపేట గ్రామపంచాయతీలోని పూర్తి రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఏడు రిజిస్టర్లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రత్యేక అధికారి దినకర్ గ్రామపంచాయతీ కార్యదర్శి రేకులపల్లి భాస్కర్‌రెడ్డిలను అభినందించారు.




తగు సూచనలు ఇచ్చారు. ఎంపిడిఓ కూతల నాగవేని, ఎంపిఓ దినకర్, పంచాయతీ కార్యదర్శి రేకులపల్లి భాస్కర్ రెడ్డిలు ఉన్నారు.

## చల్లూరు చిన్న మేడారం గద్దెల వద్ద బీజేపీ నాయకుల ప్రత్యేక పూజలు

*రాజాపేట,ఫిబ్రవరి23,ప్రభాతవార్త :*



రాజాపేట మండలం చల్లూరు యాదాద్రి మేడారం, చిన్న మేడారం సమ్మక్క సారలమ్మను శుక్రవారం బీజేపీ నాయకులు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా గద్దెల వద్ద పూజలు చేయగా నిర్వాహకులు సత్కరించారు. సమ్మక్క సారలమ్మలు జగజ్జనులనని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాశం భాస్కర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దాసరి మల్లేశం, వట్టిపల్లి శ్రీనివాస్ గౌడ్, పడాల శ్రీనివాసులు, జిల్లా ఉపాధ్యక్షులు ఊట్కూరి అశోక్ గౌడ్, రాజాపేట ఎంపీటీసీ సభ్యులు దాచేపల్లి రాజు, రాజాపేట మండల పార్టీ అధ్యక్షుడు కాయతి బాల్‌రెడ్డి, యాదాద్రి భువనగిరి జిల్లా మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి మాధురి చంద్ర, బింగి శ్రీనివాసులు, శంకర్, సిద్ధులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్న మేడారంలో బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేల ప్రత్యేక పూజలు

*రాజాపేట,ఫిబ్రవరి23,ప్రభాతవార్త :*



రాజాపేట మండలం కుర్రారం చిన్న మేడారాన్ని శుక్రవారం దర్శించుకున్న ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రాష్ట్ర నాయకులు బూడిద బిక్షమయ్య గౌడ్‌లు సమ్మక్క సారలమ్మలకు మొక్కులు చెల్లించుకుని బంగారం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కొలిచిన వారికి కొంగు బంగారంగా అమ్మవారు భక్తులు కోరిన కోరికలను తీర్చుతున్నారు. కాబట్టే చిన్న మేడారం జన సంద్రోహరంగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట జెడ్పిటిసి తోటకూర అనురాధ, జడ్పిటిసి చామకూర గోపాల్ గౌడ్, ఎంపీపీ గోపగాని బాలమణి యాదగిరి గౌడ్, జాతర నిర్వాహకులు, నియోజకవర్గ నాయకులు మోత్కుపల్లి ప్రవీణ్, మదర్ డైరీ డైరెక్టర్‌లు చింతలపూరి వెంకట్‌రామ్ రెడ్డి, ఆర్కాల రెడ్డి, గొల్లపల్లి రామ్‌రెడ్డి, మండల పార్టీ సెక్రటరీ జనరల్ సందిల భాస్కర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలేరు నియోజకవర్గం ఎస్టీ సెల్ కన్వీనర్‌గా ధారావత్ సురేష్ నాయక్ నియామకం

*తుర్కపల్లి,ఫిబ్రవరి23,ప్రభాతవార్త :*




ఆలేరు నియోజకవర్గం ఎస్టీ సెల్ కన్వీనర్‌గా తుర్కపల్లి మండలం మోతిరాంతండా గ్రామపంచాయతీకి చెందిన దారావత్ సురేష్ నాయక్‌ను నియమిస్తూ జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షుడు రాంజీ నాయక్ నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తన నియామకానికి సహకరించిన ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు తేజవత్ బెల్లయ్య నాయక్, ఆలేరు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ధనవత్ శంకర్ నాయక్, తుర్కపల్లి మండల ఎస్టీ అధ్యక్షుటు పట్టు నాయక్‌కి కృతజ్ఞతలు తెలిపారు.

## స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాకారం అందించడం అభినందనీయం

*తుర్కపల్లి,ఫిబ్రవరి23,ప్రభాతవార్త :*

స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాకారం అందించడం



అభినందనీయమని మాజీ ఉపసర్పంచ్ ఎరుకల వెంకటేష్ గౌడ్ అన్నారు. తుర్కపల్లి మండలంలోని దత్తాయపల్లి గ్రామానికి చెందిన దానబోయిన నవీన్, ప్రవీణ్ మాతృ మూర్తి దానబోయిన నర్సమ్మ అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందడం జరిగింది. దత్తాయపల్లి జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో 2010-11 బ్యాచ్ స్నేహితులు రూ.15వేల ఆర్థిక సహాయంను అందజేశారు. ఈ కార్యక్రమంలో గుంటి రాజు యాదవ్, దేవరుప్పల బాలయ్య, కోడారి పరమేష్, దానబోయిన నర్సయ్య, దానబోయిన వెంకటేష్, దానబోయిన యాకూబ్, దానబోయిన రమేశ్, సూరబోయిన మల్లయ్య, దానబోయిన సురేష్, కుటుంబ సభ్యులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి సాంస్కృతిక క్రీడోత్సవాలను ప్రారంభించిన గిరగాని శ్రీనివాస్

*మోత్కూర్,ఫిబ్రవరి23,ప్రభాతవార్త :*

మోత్కూర్ మండలం పాటిమట్ల గ్రామంలో శుక్రవారం రాష్ట్రస్థాయి సాంస్కృతిక క్రీడత్సోవాలు నిర్వహించగా, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మోత్కూర్ మండల బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గిరగాని శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాతృదేవోభవ పితృదేవోభవ సంస్థ వ్యవస్థాపకులు కురుమేటి నవీన్, చిరుమర్తి యాదయ్య కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.



# యాద్రాద్రి భువనగిరి వార్త

## ప్రభుత్వ విఫ్ ఐలయ్యకు టీఆర్‌టీయూ సన్మానం

*యాదగిరిగుట్ట,ఫిబ్రవరి23,ప్రభాతవార్త :*



శుక్రవారం యాదగిరిగుట్టలో పీఆర్‌టీయు తెలంగాణ యాదాద్రి జిల్లా శాఖ పక్షాన ఆలేరు శాసనసభ్యులు, ప్రభుత్వ విఫ్ బీర్ల ఐలయ్యకి అభినందనలు తెలియజేసి సన్మానించడం జరిగింది. వారిచే జిల్లా, రాష్ట్ర క్యాలండర్‌లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గిరిధర్ రేపాక, జిల్లా ప్రధాన కార్యదర్శి బింగి భాస్కర్, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఎన్.చంద్రశేఖర్‌రావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు బత్తుల రాజేంద్ర ప్రసాద్, ముత్యాల రాంమోహన్, రాష్ట్ర కార్యదర్శులు వనం శ్రీనివాసులు, ఎన్.స్వామి, జిల్లా గౌరవ ఎనుగు వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి బల్లా అశోక్, భువనగిరి మండల శాఖ అధ్యక్షులు భారపాటి అశోక్, బొమ్మలరామారం మండల శాఖ అధ్యక్షులు రేపాక లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అధిక వడ్డీలు ఇచ్చే ఐదుగురు మహిళలు బైండోవర్

*యాదగిరిగుట్ట,ఫిబ్రవరి23,ప్రభాతవార్త :*



యాదగిరిగుట్ట సీఐ రమేష్ తెలిపిన వివరాల ప్రకారం.. శుక్రవారం యాదగిరిగుట్ట మండలం దాతరపల్లి గ్రామంలో అనుమానాస్పదంగా ఐదుగురు మహిళలు తిరుగుతున్నారని వచ్చిన సమాచారం మేరకు అనుమానితులను పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చి విచారించగా, వారందరూ గజ్వేల్ టౌన్‌కి సంబంధించిన వారని, తక్కువ మొత్తంలో డబ్బులు అధిక వడ్డీలకు ఇచ్చి తిరిగి వసూలు చేసుకునే వాళ్ళని తెలిసిందని వెల్లడించారు. కండెల జ్యోతి, జగన్నాధం నాగమ్మ, పోలే యశోద, జగన్నాధం జ్యోతి, జగన్నాధం నాగమ్మలుగా విచారణలో తేలిందని అన్నారు. వీరిని యాదగిరిగుట్ట తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ ముందు 109 సిఆర్‌పిసి కింద బైండోవర్ చేయడం జరిగింది. ఇలాగే ఎవరైనా అనుమానాస్పదంగా తిరిగితే అట్టి సమాచారాన్ని పోలీసువారికి తెలియజేసి సహకరించగలరని కోరారు.

## వలిగొండ పోలీస్ స్టేషన్‌లో ఫోస్కో కేసు నమోదు

*వలిగొండ,ఫిబ్రవరి23,ప్రభాతవార్త :*



వలిగొండ పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం ఫోస్కో చట్టం కింద కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ డి.మహేందర్ లాల్ తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం మండలంలోని ఆరూర్ గ్రామానికి చెందిన బండారి రాజు, అధే గ్రామానికి చెందిన మైనర్ బాలికకు మాయమాటలు చెప్పి అపహరించుకొనిపోయాడు. పోలీసులు బాలిక కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించగా జనగామ జిల్లా, ఎర్రగొల్లపాడు గ్రామంలో పట్టుకోని వలిగొండ పోలీస్ స్టేషన్‌కు తరలించి, ప్రొటెక్షన్ ఆఫ్ సెక్స్‌వల్ ఆపేన్స్ కేసు(ఫోక్సో) నమోదు చేసి జ్యూడిషియల్ రిమాండ్‌కు పంపడం జరిగినట్లు ఆయన తెలిపారు.

# సాగర్ నీటిని విడుదలచేసి ఆయకట్టు చివరి రైతులను ఆదుకోవాలి

## - జడ్పిటిసి కొప్పుల సైదిరెడ్డి

*హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 23 ప్రభాతవార్త*

ఎండిపోతున్న సాగర్ ఆయకట్టు పంటపొలాలకు వెంటనే సాగునీరు విడుదల చేసి ఆయకట్టు రైతులను ఆదుకోవాలని జడ్పిటిసి కొప్పుల సైదిరెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం హుజూర్‌నగర్ పట్టణంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నాగార్జునసాగర్ ఎడమ కాలువ కింద నాగార్జునసాగర్, మిర్యాలగూడ, హుజూర్‌నగర్, కోదాడ పరిధిలోని ఆయకట్టు రైతుల పంటపొలాలు పొట్టదశలో ఉన్నాయని ఇప్పటికే భూగర్భ జలాలు అడుగంటి బోర్లలో నీరులేక చేతికొచ్చిన వరిపొలాలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సాగర్ ఎడమ కాలువకు నీటిని విడుదల చేయకపోతే మిగిలిన పొలాలు కూడా చేతికి వచ్చే పరిస్థితిలేదని రైతులకు తీవ్రమైన పంటనష్టం వస్తుందన్నారు. ఇప్పటికే రైతులు ఒక్కొక్క ఎకరానికి రూ.30 వేలు పెట్టుబడి పెట్టి ఉన్నారని, కనీసం ఒక 10రోజులపాటు సాగర్ నీరు విడుదల చేసి రైతులను ఆదుకోవాలని కోరారు. లేకపోతే పంటలు మొత్తం ఎండిపోయి



రైతులు అప్పులపాలై వారికి ఆత్మహత్యలే శరణ్యం అన్నారు. జిల్లా మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రత్యేక చొరవ చూపి సాగర్ నీటి ని విడుదల చేయించి నియోజకవర్గంలో రైతుల ను ఆదుకోవాలని కోరారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు అబ్దుల్‌నబీ, గుజ్జుల అంజిరెడ్డి, అలీ, ఉస్తేల లింగారెడ్డి, ధనమూర్తి, కర్నాటి అంజిరెడ్డి, కుం దూరు భాస్కర్‌రెడ్డి, మట్టారెడ్డి, గండు సైదులు, భిక్షం, ముజీబ్ తదితరులు పాల్గొన్నారు.

# 5ఏళ్లలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించాలి

*హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 23 ప్రభాతవార్త*



పిల్లల ఆరోగ్యపరిరక్షణే లక్ష్యంగా మార్చి 3వ తేదినుండి మూడు రోజులపాటు నిర్వహించే పల్స్‌పోలియో కార్య క్రమం విజయవంతం చేయాలని మండల వైద్యాధి కారి డాక్టర్ పుష్పలత అన్నారు. శు క్రవారం హుజూర్‌నగర్ పట్టణంలో వైద్య సిబ్బంది, ఆశా, అంగన్‌వాడీలకు పల్స్‌పోలియోపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి డాక్టర్ పుష్పలత మాట్లాడుతూ మండలంలోని 5 ఏళ్లలోపు పిల్లలకు తప్పనిసరిగా ప్రతి ఒక్కరు పోలియో చుక్కలు వేయించాలన్నారు. మార్చి 3న నిర్వహించే పల్స్‌పోలియో ద్వారా మొదటిరోజునే 90 శాతం పోలియో చుక్కలు వేసే కార్యక్రమం పూర్తి చేయాలన్నారు. అనంతరం ఇంటింటికి వైద్యసిబ్బంది వెళ్లి మిగతా పిల్లలను గుర్తించి తదుపరి రెండురోజుల్లో వారికి ఇంటివద్దనే పోలియో చుక్కలు వేయాలన్నారు. ఈసారి పోలియో కేంద్రాల సేవలు బస్టాండ్లలో, నిర్మాణాలు జరిగే అపార్ట్‌మెంట్లలో, సంచార జాతుల నివాస స్థలాలలో, ఇటుక బట్టీల వద్ద ఏర్పాటు చేస్తున్నట్లు తెలుపుతూ వారి చిన్నారు లకు పోలియో చుక్కలు అక్కడే వేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్య క్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పద్మ, రూట్ సూపర్‌వైజర్లు నూర్జహాన్ బేగం, సిహెచ్.పద్మ, గజకంటి ప్రభాకర్, ఇందిరాల రామకృష్ణ, వైద్యసిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

# వేసవిలో తాగు నీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక చర్యలు

## - ఎంపిపి గూడెపు శ్రీనివాస్

*హుజూర్‌నగర్‌రూరల్ ఫిబ్రవరి 23 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ మండలంలోని అన్ని గ్రామాలలో రానున్న వేసవిలో నీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకొని కృషి చేస్తున్నట్లు ఎంపిపి గూడెపు శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం హుజూర్‌నగర్ మండలంలోని వేపలసింగారం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన మంచినీటి బోరును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిపి శ్రీనివాస్ మాట్లాడుతూ వేసవికాలం దృష్టిలో ఉంచుకొని మండల పరిషత్ నిధుల నుండి ప్రజల దాహార్తి తీర్చేందుకు మంచినీటి బోరును ప్రారంభించినట్లు తెలిపారు. వేసవిలో నీటిఎద్దడి నివారించేందుకు అన్ని గ్రామాలలో అవసరం ఉన్నచోట బోర్లు ఏర్పాటు చేస్తామన్నారు. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహాయ సహకారాలతో మండలంలోని అన్ని గ్రామాలలో ప్రగతి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి ముడెం గోపిరెడ్డి, ప్రత్యేక అధికారి



శ్రీనివాసరెడ్డి, కుందూరు శ్రీనివాసరెడ్డి, రెక్కల ఆదినారాయణరెడ్డి, కలకండ జయరాజు, చిన్నప్ప, కార్యదర్శి గిరిజాకుమారి, నాగిరెడ్డి, శ్రీనివాస్, గ్రామస్థులు పాల్గొన్నారు.

# పెళ్లి కుమారుడిగా ముస్తాబైన సీతారామచంద్రస్వామి

*హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 23 ప్రభాతవార్త*

స్థానిక శ్రీవేణుగోపాల సీతారామచంద్రస్వామివారి దేవాలయంలో వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా శుక్రవారం సీతారామచంద్రస్వామివారిని పెళ్లి కుమారుడిగా చక్కగా ముస్తాబు చేశారు. ప్రాతఃకాలార్చన, తిరుప్పావై సేవాకాలం, తదుపరి భజయతిరాజమ్ స్తోత్రంతో రుత్విక్కులు పారాయణం చేశారు. పల్లకీసేవ చేసి స్వామి వారిని అందమైన పట్టు వస్త్రాలతో అలంకరించారు. కళ్యాణోత్సవానికి తలంబ్రాలు, మహిళ మణులు సామూహికంగా తయారు చేశారు. మేళతాళాలతో బాజా భజంత్రీలతో స్వామి వారిని పల్లకీలో వేంచేసి ఉభయదేవేరులైన రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాలస్వామి, గోదాదేవి వివిధ వాహనాలపై భక్తుల జయ జయ ధ్వానాల మధ్య ఊరేగింపుగా శుక్రవారం రాత్రి స్వామి ఫణిగిరి గట్టుపైకి చేరుకున్నారు. ఈ సందర్భంగా అక్కడ ధ్వజారోహణం యాగ్నిక స్వాములు జరిపారు. సంతానం లేనివారికి గరుడ ప్రసాదాన్ని దంపతులకు కార్యక్రమంలో భాగంగా అందించారు. ఈ కార్య క్రమంలో ఈవో కొండారెడ్డి, స్థానాచార్యులు ముడుంబై దామోదరాచార్యులు, అధ్యాపకులు బద్రినారాయణాచార్యులు, అర్చకులు నర్సింహాచార్యులు,



యాగ్నికస్వామి వేదాంతం మోహనాచార్యులు, దేవాలయ అభివృద్ధి సమితి సభ్యులు నారపురాజు శ్రీనివాసరావు, పొనుగుపాటి అశోక్, గుండా రమేష్, మహిళలు అండాళ్, పద్మ, కొత్త లలిత తదితరులు పాల్గొన్నారు.




# క్రైస్తవుల స్మశాన వాటిక ప్రహరికి అభివృద్ధి నిధులు మంజూరు పట్ల హర్షం

*హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 23 ప్రభాతవార్త*



హుజూర్‌నగర్ పట్టణపరిధిలో ఉన్న క్రైస్తవ పాస్టర్స్ స్మశాన వాటిక అభివృద్ధి కొరకు రూ.50 లక్షలు నిధులు నీటిపారుదల, పౌరసరఫరాల మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మంజూరు చేయడం పట్ల యునైటెడ్ క్రిస్టియన్ మైనార్టీ పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వారు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పాస్టర్స్ సంఘం జిల్లా వైస్ ప్రెసిడెంట్ పాస్టర్ డేవిడ్‌రాజు మాట్లాడుతూ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం 60 రోజుల్లోనే స్మశాన వాటిక అభివృద్ధికి నిధులు మంజూరు చేశారని హుజూర్‌నగర్ క్రైస్తవ సోదరులందరి తరఫున మంత్రి ఉత్తమ్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్య క్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు సుధాకర్, హుజూర్‌నగర్ మండల అధ్యక్షులు గుండు సామ్యేలు, ప్రసాద్, జాన్‌పాల్, అదాము, అభిషేక్, జాన్‌వెస్లీ, ఇసాక్, సామ్యేల్ తదితరులున్నారు.

# కౌండిన్య గౌడ సంఘం యూత్ కన్వీనర్‌గా వినయ్‌గౌడ్

*హుజూర్‌నగర్‌రూరల్ ఫిబ్రవరి 23 ప్రభాతవార్త*



హుజూర్‌నగర్ నియోజకవర్గ కౌండిన్య గౌడ సంఘ యూత్ కన్వీనర్‌గా పట్టణానికి చెందిన కుక్కడపు వినయ్‌గౌడ్‌ను నియమిస్తూ కౌండిన్య గౌడ్ సంఘ జాతీయ అధ్యక్షులు కెఎల్ఎన్.ప్రసాద్‌గౌడ్ శుక్రవారం నియామకపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వినయ్‌గౌడ్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన కౌండిన్య గౌడ్ సంఘ జాతీయ అధ్యక్షులు కెఎల్ఎన్.ప్రసాద్‌గౌడ్‌కు, రాష్ట్ర కౌండిన్య సంఘ ఉపాధ్యక్షులు యాదగిరిగౌడ్‌లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గౌడ సమస్యలపరిష్కారానికి కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు. కాగా నియోజకవర్గ గౌడ యూత్ కన్వీనర్‌గా ఎన్నికైన వినయ్‌గౌడ్‌కు పలు యువజన నాయకులు, గౌడ పెద్దలు అభినందనలు తెలిపారు.

# సోమప్పలో కొబ్బరికాయల వేలంపాట రూ.98 వేలు

*నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 23 ప్రభాతవార్త*

నేరేడుచర్ల మండలం సోమారం గ్రామపంచాయితీ పరిధిలోని భృగుమాలిక సోమేశ్వర దేవస్థానంలో మార్చి 8న మహా శివరాత్రి సందర్భంగా కొబ్బరికాయలుఅమ్ము కొనుటకు శుక్రవారం నిర్వహించిన బహిరంగ వేలంలో రూ.98 వేలకు పల్ల నాగేశ్వరరావు దక్కించుకున్నారు. గత సంవత్సరం కంటే ఈసారి వేలంలో రూ.13 వేలు ఆదాయం సమకూరినట్లు దేవాదాయ ధర్మాదాయ పర్యవేక్షణ అధికారి సత్యనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో లొడంగి లక్ష్మయ్య, పెండెం సైదులు, సోములు, శ్రీనివాసశర్మ, వెంకటరావు, చంద్రయ్య, ఆలయ అధికారి కొంకపాక మృత్యుంజయశాస్త్రి, ఆలయపూజారి ఇరువంటి శ్రీనివాసశాస్త్రి తదితరులుపాల్గొన్నారు.

# కోర్టుకు రెగ్యులర్ జడ్జీని నియమించాలి

## బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు జ్ఞానసుందర్

తుంగతుర్తి, ఫిబ్రవరి 23 (ప్రభాతవార్త):
మండల కేంద్రంలోని జూనియర్ సివిల్ కోర్టుకు రెగ్యులర్ జడ్జీని నియమించాలని బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు అన్నెపర్తి జ్ఞానసుందర్ శుక్రవారం కోరారు. కోర్టు భవన నిర్మాణం కొరకు మండల కేంద్రంలోని 365 జాతీయ రహదారి పక్కన 199సర్వేనెంబర్లో 3ఎకరాల20గుంటల భూమిని ప్రభుత్వం కెటాయించిందని వెంటనే ఆ స్థలంలో కోర్టు భవన నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. 2010లో కోర్టు మంజూరు అయిందని నాటి నుండి నేటి వరకు ఏ జడ్జీ కూడా ఆరు నెలల కంటే ఎక్కువ రోజులు పనిచేయడం లేదని సౌకర్యాలు లేవనే సాకులతో బదిలీ చేయించుకుంటున్నారు. ఈ చర్యల వలన ప్రజలు, న్యాయవాదులు కోర్టు సిబ్బంది అందరు ఇబ్బందులు పడుతున్నారన్నారు. స్టెనోగ్రాఫర్ పోస్టు భర్తీ చేయాలని, కోర్టుకు ఏజీపీ అసిస్టెంట్ గవర్నమెంట్ న్యాయవాదిని నియమించాలని కోరుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి, పోర్టు పోలియో జడ్జి, సూర్యాపేట జిల్లాకి, రిజిస్టార్ జనరల్‌కు, రిజిస్టార్ విజిలెన్స్‌కి విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. వారి వెంట న్యాయవాదులు ప్రతాప్ పాల్గొన్నారు.



## సైబర్ నేరాలపై అవగాహన సదస్సు

తుంగతుర్తి, ఫిబ్రవరి 23 (ప్రభాతవార్త):
సూర్యాపేట జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ నాగేశ్వర్‌రావు , షీటీమ్ ఇన్‌చార్జి సూర్యాపేట డీఎస్పీ జి.రవి ఆధ్వర్యంలో సీఐ శ్రీనివాస్, ఎస్ఐ ఏడుకొండల్, తుంగతుర్తి గిరిజన గురుకుల పాఠశాల, కళాశాలలో షీటీమ్స్, సైబర్ నేరాలపైన అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. మహిళలు, పిల్లల భద్రత గురించి పోలీస్ కళాబృందం ద్వారా అవగాహన నిర్వహించారు. పోలీస్ కళాబృందం చేత షీటీమ్స్ మహిళల భద్రత రక్షణ, 100డయల్ గురించి సోషల్ మీడియా, ఓటిపి ఫ్రాడ్స్, సైబర్ నేరాల గురించి టోల్‌ఫ్రీనెంబర్ 1930 గురించి, సెల్‌ఫోన్ వలన కలిగే అనర్థాల గురించి, విద్యార్థుల చెడు వ్యసనాల భారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఆట, పాటలతో విద్యార్థినిలకు అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమానికి ఎంఐ ఏడుకొండల్, గిరిజన గురుకుల వైస్ ప్రిన్సిపాల్ శోభరాణి, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది, విజయ్, పోలీస్ కళాబృందం, ఇన్‌చార్జి ఎల్లయ్య, గోపయ్య, చారి, నాగార్జున, విద్యార్థినులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# మెడికల్ షాపు యజమాని నిర్లక్ష్యంతో గోవు మృతి

**కాలంచెల్లిన మందులు బయట పడేసి నిప్పు పెట్టిన వైనం**

**.సంగం కాలి మిగతా సగం అలాగే ఉండటంతో వాటిని తిన్న ఆవు**

**... చింతపల్లి మండలం కుర్మేడు గ్రామంలో ఘటన**

**...ఆర్ఎంపి,మెడికల్‌షాపు రెండు వృత్తులతో ప్రజలకు కుచ్చుటోపి**



చింతపల్లి,23ఫిబ్రవరి,(ప్రభాతవార్త):
చింతపల్లి మండలం కుర్మేడు గ్రామంలో మెడికల్ షాపు ముందు పడేసిన కాలంచెల్లిన మందులు తిని ఆవు మృతి చెందిన సంఘటన శుక్రవారం వెలుగు చూసింది. వివరాల్లోకి వెళితే కుర్మేడు గ్రామానికి చెందిఅన ఇస్లావత్ శ్రీను నాయక్ రెండేళ్లుగా ఆవు పెంచుతున్నాడు. ఆ గోవు కుర్మేడు ఎక్స్ రోడ్డుపై గల షాపుల యజమానులు పెట్టే పండ్లు కూరగాయలు తింటూ జీవిస్తుంది. గురువారం సాయంత్రం యధావిధిగా షాపుల వెంట తిరుగుతూ కుర్మేడు హైవేపై గల లక్ష్మి గణపతి మెడికల్ జనరల్ స్టోర్స్ యజమాని కాలం చెల్లిన మందులు షాపు ముందు పడేసి తగులబెట్టగా, అవి పూర్తిగా కాలకపోవడంతో ఆవు వాటిని తిని మృత్యువాత పడింది. కాలం చెల్లిన మందులు ఎక్కడ దగ్ధం చేయాలో తెలియని మెడికల్ షాపు ఓనర్ , ఆర్ఎంపిగా చలామణి అవుతూ ప్రజలకు కుచ్చు టోపి పెడుతున్న సదరు వ్యక్తి నిర్లక్ష్యానికి మూగ జీవి మృతి చెందడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆవు యజమాని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, 40వేల రూపాయలు ఆవు యజమానికి చెల్లించినట్లు తెలుస్తోంది.ఇదిఇలా ఉంటే అతనివద్దకు జ్వరంతో వచ్చే పేషెంట్లకు అవసరం లేకున్నా గ్లూకోజ్‌లు పెట్టి అమాయక ప్రజలనుండి అధిక డబ్బులు వసూలు చేస్తున్నాడనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా సంబందిత అధికారులు స్పందించి మెడికల్‌షాపు ఓనర్‌గా,ఆర్ఎంపి డాక్టర్‌గా చలామణి అవుతున్న లక్ష్మీగణపతి మెడికల్ జనరల్ స్టోర్ యజమానిపై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని కుర్మేడు గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# పాత్రికేయులు ఎంసీఎంసీపై అవగాహన కలిగి ఉండాలి

## -లోకసభ ఎన్నికల నేపథ్యంలో ఎంసీఎంసీపై శిక్షణా కార్యక్రమం నిర్వహణ

ప్రభాతవార్త, సూర్యాపేట :
జిల్లాలో లోక్ సభ ఎన్నికల నేపధ్యంలో పాత్రికేయ ప్రతినిధులు ఎంసీఎంసీపై పూర్తి స్థాయి అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ ఆదేశాల మేరకు శుక్రవారం ఎన్నికల విభాగం పర్యవేక్షకులు శ్రీనివాస రాజు ఆధ్వర్యంలో ఎంసీఎంసీపై ప్రింట్ అండ్ ఎలాక్ట్రానిక్ మీడియాకి ప్రతినిధులకు రాష్ట్ర స్థాయి మాస్టర్ ట్రైనర్స్ వి.రమేష్, పి.వెంకటేశ్వర్లు, సిహెచ్.శ్రీనివాస్‌లతో శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా దినపత్రికలలో పెయిడ్ న్యూస్, ఎలక్ట్రానిక్ మీడియా, కేబుల్ నెట్ వర్క్ ప్రకటనలు కమిటీ పరిశీలిస్తోందని అన్నారు. అదేవిధంగా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు 3 రోజులు ముందుగా, గుర్తింపు లేని పార్టీలు 7 రోజుల ముందు ప్రకటన కొరకు అనుమతి తీసుకోవాలన్నారు. రోజువారీ వచ్చే ప్రకటనలను ఎన్నికల రేట్ల ప్రకారంగా అంచనా వేసి తదుపరి చర్యలు తీసుకుంటారు. అభ్యర్థి నామినేషన్ వేసిన రోజు నుండి ఖర్చులను షాడో రిజిస్టర్ నందు నమోదు చేస్తారు. స్వీప్ కార్యక్రమం ద్వారా ఎన్నికల గురించి ప్రజలలో అవగాహన కల్పించాలని, ఎగ్జిట్ పోల్ ఎన్నికలకు ముందు 48 గంటలలోపు ప్రచురణ చేయరాదు. పోలింగ్‌కి రెండు రోజుల ముందు వార్త పత్రికలలో ప్రచురించే ప్రకటనల కొరకు ముందస్తు ప్రి సర్టిఫికేషన్ అనుమతి తీసుకోవాలి. వాస్తవ వార్తలను మాత్రమే ప్రచురించాలి. ఊహాజనీత వార్తలను పత్రికలలో, ఎలక్ట్రానిక్ మీడియాలో ప్రచురించకూడదని, తదుపరి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఎంసీఎంసీ విధివిధానాలపై వివరించారు. ఈ సమావేశంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

## తుంగతుర్తి వార్త

# బెల్టు షాపుల నిర్మూల కమిటీలు

చండూరురూరల్,23ఫిబ్రవరి,(ప్రభాతవార్త):



మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఆదేశానుసారం శుక్రవారం కస్తాల,శిర్దేపల్లి గ్రామాలలో ఎంపిటిసి నాతాల వనజ విష్ణువర్ధన్‌రెడ్డి,పోలు వెంకటరెడ్డిలు ఆధ్వర్యంలో పది మంది మహిళలు,పది మంది పురుషులతో బెల్టుషాపుల నిర్మూలన కమిటీలు ఏర్పాటు చేశారు.కార్యక్రమంలో చండూరు ఎస్ఐ ఉప్పు సురేష్ పాల్గొని బెల్టు షాపులవల్ల కలిగే అనర్థాలు, మద్యం సేవించడం వల్ల జరిగే అనర్థాలను వివరించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొరిమి ఓంకారం,అబ్బనబోయిన లింగయ్య, సాపిడి రాములు,ఇరిగి రాజు,బొమ్మరగొని సైదులు, కట్ట భిక్షం,కటిక శ్రీనివాస్‌రెడ్డి,కల్మికొండ మల్లేష్, పంగ రామకృష్ణ..పల్లె లింగయ్య, మహేష్, ఇరు గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# క్యాంపస్ అంబాసిడర్స్‌కి ఎన్నికల శిక్షణా కార్యక్రమం

ప్రభాతవార్త, సూర్యాపేట :




ఎన్నికలలో ఓటరుని చైతన్యవంతం చేయటం కాలేజీలలో చదువుతున్న విద్యార్థులను నూతన ఓటర్లుగా నమోదు చేయటం లాంటి కార్యక్రమాలపైన, ఓటింగ్ మిషన్‌ల మీద, ఓటింగ్ చేసే విధానం మీద అవగాహన కల్పించడానికి శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయంలో వివిధ కాలేజీల నుండి వచ్చిన క్యాంపస్ అంబాసిడర్స్‌గా నియమించిబడినటువంటి విద్యార్థులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించబడిందని స్వీప్ నోడల్ అధికారి కె.అశోక్ తెలిపారు. దీనిలో విద్యార్థులకు, నైతిక ఓటింగ్ ఎలా ప్రోత్సహించాలి, కొత్త ఓటర్లు నమోదు చేసుకునే విధానం పాల్పడకుండా ఉండటం కోసం అబాసిడర్‌గా చేయాల్సినటువంటి పనుల గురించి మాస్టర్ ట్రైనర్ రమేష్, పబ్బతి వెంకటేశ్వర్లు, శ్రీనివాస్‌లతో వివరించారు. దీనిలో ట్రైనింగ్ నోడల్ అధికారి శ్రీధర్ రెడ్డి, ఎలక్షన్ సూపరింటెంట్ శ్రీనివాసరాజు, డిఐఓఎస్ కృష్ణయ్య, ప్రతాప్, సీనయ్య తదితరులు పాల్గొన్నారు.

# రేషన్‌కార్డులు మంజూరు చేయాలి

నడిగూడెం,ఫిబ్రవరి23,(ప్రభాతవార్త :
రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు అమలుకు రేషన్‌కార్డు ప్రామాణికంగా తీసుకోవడంతో దరఖాస్తులు చేసుకున్న వారందరికి రేషన్‌కార్డులు మంజూరు చేయాలని దరఖాస్తుదారులు కోరుతున్నారు. నెలల తరబడి కొత్త రేషన్‌కార్డుల కోసం ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వం కొత్తగా రేషన్‌కార్డులు మంజూరు చేస్తానని ఇచ్చిన హామీ అమలు చేయాలని కోరుతున్నారు. దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న ఎంతోమంది అర్హులు దరఖాస్తులు చేసుకుని కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. ప్రభుత్వం నుండి మంజూరు కాకపోవడంతో ఎదురుచూడక తప్పడం లేదు. ప్రభుత్వ పథకాలు పొందాలంటే వైట్ రేషన్‌కార్డు తప్పనిసరిగా ఉండాలి. ఈ క్రమంలో గ్రామీణ ప్రాంతాల్లో నిరుపేదలు వైట్ రేషన్‌కార్డులు లేక నానా అవస్థలు పడుతున్నారు. ప్రభుత్వం స్పందించి కొత్తగా రేషన్‌కార్డులు మంజూరు చేయాలని కోరుతున్నారు.

## నేడు చింతలపాలెం మండలంలో మంత్రుల పర్యటన..

- మంత్రులు పర్యటిస్తున్న స్థలాలను పరిశీలిస్తున్న అధికారులు
- నక్కగూడెం గ్రామంలో లిఫ్ట్‌కు శంకుస్థాపన
- దొండపాడు గ్రామంలో ఇన్నోవేరా ఫ్యాక్టరీకి శంకుస్థాపన
- కార్యక్రమాల్లో పాల్గొననున్న మంత్రులు భట్టి విక్రమార్క, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి





చింతలపాలెం ఫిబ్రవరి 23 ప్రభాతవార్త

నేడు చింతలపాలెం మండలంలోని నక్కగూడెం, దొండపాడు గ్రామాలలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి లు పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ వెంకటరావు శుక్రవారం మంత్రులు పర్యటించనున్న స్థలాల్లోని ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ నక్కగూడెం గ్రామంలో లిఫ్ట్ ఇరిగేషన్ పథకం శంకుస్థాపన కార్యక్రమం అనంతరం దొండపాడు గ్రామంలో రూ.40 కోట్ల పెట్టుబడితో నిర్మిస్తున్న ఇన్నోవేరా ఫ్యాక్టరీకి శంకుస్థాపన కార్య క్రమాలలో పాల్గొననున్నారని తెలిపారు. ఈ కార్య క్రమాల అనంతరం జువారి సిమెంట్ పరిశ్రమలో భోజనం చేసి మేళ్లచెరువు మై హోం సిమెంట్ పరిశ్రమకు బయలుదేరి వెళ్లి అక్కడనుండి హెలికాప్టర్ ద్వారా హైద్రాబాద్‌కు వెళ్లనున్నట్లు తెలిపారు. సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్న కార్య క్రమంలో జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే, హుజూర్‌నగర్ ఆర్డీవో జగదీష్‌రెడ్డి, డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి, తహసిల్దార్ సురేందర్‌రెడ్డి, ఎస్ఐ సైదిరెడ్డి, రెవి న్యూ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సిసి రోడ్డు పనులు ప్రారంభం



మఠంపల్లి ఫిబ్రవరి 23 ప్రభాతవార్త

మండలకేంద్రంలో ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధుల నుండి మంజూరైన సిసి రోడ్డు పనలను శుక్రవారం ప్రారంభించారు. ప్రధాన రహదారినుండి హోసన్న మందిరం దారినుండి వివి హైస్కూల్ వరకు సిసి రోడ్డు వేయనున్నట్లు తెలిపారు. ఎన్‌ఆర్‌ఈజీఎస్ నుండి రూ.20 లక్షల నిధులు మంజూరు కావడంతో ఈ పనులు ప్రారంభించారు. త్వరలోనే రోడ్డు పనులు పూర్తి చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఆదూరి కిశోర్‌రెడ్డి, ఎంపిటిసి నర్సయ్య, గాదె లూర్దుమరెడ్డి, వల్లపుదాసు మహేష్‌గౌడ్, కర్నె వెంకటేశ్వర్లు, దైదా రాయలు, గాదె జయభారత్‌రెడ్డి, బోయపాటి ఆంతోనిరెడ్డి, గాదె చిన్నపరెడ్డి, మల్లెబోయిన గోపయ్య, శౌరి,వెంకటేశ్వర్లు, మన్నెం రామచంద్రారెడ్డి, రత్నం, ఏసుమల్ల నర్సయ్య, రామయ్య, జానీబాషా తదితరులు పాలొన్నారు.

## మంత్రి ఉత్తమ్ సారధ్యంలో గ్రామీణ ప్రాంతాలు శరవేగంగా అభివృద్ధి



నేరేడుచర్లటౌన్ ఫి బ్రవరి 23 ప్రభాతవార్త

రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి, స్థానిక శాసనసభ్యులు కెప్టెన్ నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సారధ్యంలో గ్రామీణ ప్రాంతాలు శరవేగంగా అభివృద్ధి చెందుతునాన్నయని పాలకవీడు ఎంపిపి భూక్యా గోపాల్ అన్నారు. శుక్రవారం మండలంలోని యల్లాపురం, సజ్జాపురం గ్రామాలలో ఎన్‌ఆర్‌ఈజీఎస్ నుండి మంజూరైన రూ.15 లక్షలతో చేపట్టిన సిసి రోడ్డు పనులను జడ్‌పిటిసి మాలోతు బుజ్జి మోతీలాల్‌నాయక్‌తో కలిసి వేరు వేరుగా ఆయా గ్రామాలలో ప్రారంభించిన సందర్భంగా మాట్లాడారు. గత బిఆర్‌ఎస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి నిధులు విడుదల చేయకుండా నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పాలకవీడు మండలానికి ఇప్పటికే రూ.3 కోట్లు వివిధ అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయించారన్నారు. పాలకీడు మండల సర్వతోముఖాభివృద్ధికి నిధులు మంజూరు చేస్తున్న మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి మండల ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఆయా కార్యక్రమాలలో జిల్లా కాంగ్రెస్ నాయకులు మాలోతు మోతీలాల్‌నాయక్, ఎంపిటిసిలు యశోద రామారావు, దొంగల వెంకటయ్య, మాజీ సర్పంచ్‌లు నరసింహారావు, వల్లపరెడ్డి, శేషిరెడ్డి, సతీష్, చాంద్‌పాషా, అజీజ్, వెంకటరెడ్డి, చిన్న రాంరెడ్డి, రామలింగయ్య, కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు గంగయ్య, పంచాయితీ కార్యదర్శులుతదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ ఎంఎల్ మాస్‌లైన్ (ప్రజాపంథా) ఆధ్వర్యంలో మోడీ దిష్టిబొమ్మ దగ్ధం

నేరేడుచర్లటౌన్ ఫి బ్రవరి 23 ప్రభాతవార్త

రైతులు తాము పండించిన పంటలకు కనీస మద్దతు ధర కావాలని పోరాడుతూ ఢిల్లీ ముట్టడికి వస్తున్న రైతులపై మోడీ ఆదేశాల మేరకు హర్యానా ప్రభుత్వం కాల్పులు జరిపి ముగ్గురు రైతుల మరణానికి కారణమైన దారుణ హత్యాకాండను ఖండిస్తూ సిపిఐ ఎంల్ మాస్‌లైన్ (ప్రజాపంథా) ఆధ్వర్యంలో నేరేడుచర్లలో శుక్రవారం ప్రధాన కూడలి వద్ద ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా హుజూర్‌నగర్ నియోజకవర్గ కార్యదర్శి వాస పల్లయ్య మాట్లాడుతూ నాలుగు సంవత్సరాల క్రితం నల్లచట్టం రద్దు చేస్తానని హామీ ఇచ్చి మోడీ నేటివరకు అమలు చేయకుండా కాలయాపన చేస్తూ నిర్లక్ష్యం చేస్తే దానిని నిరసనగా లక్షల మంది రైతులు నల్ల చట్టాలు రద్దు చేసి పండించిన పంటలకు కనీస గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీ సరిహద్దుల్లో ధర్నా చేస్తుంటే పోలీస్‌ల కాల్పుల్లో ముగ్గురు యువ రైతులు చనిపోయారని, ఆరుగురి పరిస్థితి విషమంగా ఉందని దీనికి కారణమైన హర్యానా ప్రభుత్వాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమంలో నియోజకవర్గ ఉపాధ్యక్షులు సత్యమ్మ, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి సయ్యద్‌హుస్సేన్, నియోజకవర్గ కోశాధికారి వాసా కరుణాకర్, సీనియర్ నాయకులు ఎర్రమల్ల శ్రీను, కారింగుల సత్యం, రంగయ్య, లక్ష్మయ్య, దుర్గమ్మ, షాజిబా, జానకమ్మ, అలివేలు, నాగమణి తదితరులు పాల్గొన్నారు.



## బహుమతులు అందజేయడం గొప్ప అనుభూతి

నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త

కేరళ రాష్ట్రంలోని చెన్నర, మలప్పురం జిల్లాలోని ప్రతిష్ఠాత్మక మౌలానా కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ సైన్స్ అండ్ కామర్స్ నిర్వహించిన కోడ్ ఎక్స్:టెక్ ఫెస్ట్ - 2024లో పాల్గొన్న వారిలో విజేతలకు మండలానికి చెందిన నర్రా ప్రవీణ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయి బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజేతలకు బహుమతులు అందించడం తనకు ఎంతో గొప్ప అనుభూతిని ఇచ్చిందని అన్నారు.

## ప్రిన్సిపాల్‌గా మారం



## వెంకటరమణారెడ్డి

నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త

మహాత్మాగాంధి విశ్వవిద్యాలయం కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్ కళాశాల ప్రిన్సిపాల్‌గా డా॥ మారం వెంకటరమణారెడ్డిని నిమమిస్తూ రిజిస్ట్రార్ అలువాల రవి ఉత్తర్వులు జారీ చేశారు.ఒక కాంట్రాక్టు అధ్యాపకునిగా ప్రారంభమయిన తన ఉద్యోగ ప్రస్థానం అంచెలంచెలుగా ఎదుగుతూ కళాశాల ప్రిన్సిపాల్ స్థాయికి ఎదిగిన క్రమం ఎంతో స్ఫూర్తిదాయకమని ఆయన అన్నారు.ఉస్మానియా పరిధిలో పిజీ కళాశాల కాంట్రెక్టు అధ్యాపకునిగా చేరిన ఆయన విశ్వవిద్యాలయంగా రూపాంతరం చెందిన తర్వాత జరిగిన నియామకాల్లో శాశ్వత అధ్యాపకునిగా నియమితులై, అనేకమైన పదవులను నిర్వహించి తన ప్రతిభను నిరూపించుకున్నారు.దీర్ఘకాలంగా యునివర్సిటీ పౌరసంబంధాల అధికారిగా, హాస్టల్స్ డైరెక్టర్‌గా, టూరిజం మేనేజ్మెంట్ కోఆర్డినేటర్‌గా, మేనేజ్మెంట్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్‌గా డెవలప్మెంట్ ఆఫీసర్‌గా అనేకమైన పదవులనను సమర్ధవంతంగా నిర్వహించారు.తన నియామక పత్రాన్ని ఉపకులపతి ఆచార్య గోపాల్ రెడ్డి చేతుల మీదుగా అందుకుని వారికి కృతజ్ఞతలు తెలిపారు.తమ సహచర అధ్యాపకులు ప్రిన్సిపల్‌గా నియమితులవడం పట్ల తోటి అధ్యాపకులు ఈ సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## నూతన వాలంటీర్లకు అవగాహన

నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త

మహాత్మాగాంధి విశ్వవిద్యాలయం యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్, ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ -4,5 ఆధ్వర్యంలో నూతన వాలంటీర్స్‌కి జాతీయ సేవా పథకం యొక్క ప్రముఖ్యత గురించి కళాశాల ప్రిన్సిపల్ మరియు చైర్మన్ ఆకుల రవి, ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ సతీష్ కుమార్ కోరె వాలంటీర్లకు చక్కని అవగాహన కల్పించారు.కార్యక్రమంలో ప్రొ॥ఆకుల రవి, డా॥ మద్దిలేటి నీలకంతం



శేఖర్, డా॥స్వప్న మరియు కళాశాల వాలంటీర్లు పాల్గొన్నారు.

## పిడిఎస్ బియ్యం పట్టివేత

నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త

అక్రమంగా నిల్వ ఉంచిన పిడిఎస్ బియ్యంను పట్టుకున్నారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నమ్మదగిన సమాచారం ప్రకారం నల్లగొండ డిటిసిఎస్ స్వామితో కలిసి మండల కేంద్రంలోని లారీ ఆఫీస్ ఎదురుగా గల ధనలక్ష్మీ రైస్‌మిల్ ఎదురుగా ఉన్న రేకుల షెడ్డులో సుమారు 22 క్వింటాళ్ళ పిడిఎస్ బియ్యంను స్వాధీనం చేసుకునా న్నరు.ఈ బియ్యంను

# ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం

**మఠంపల్లి ఫిబ్రవరి 23 ప్రభాతవార్త**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మీసమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శు క్రవారం ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తులనడుమ అర్చకులు శాస్ర్తోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీ నారాయణచార్యులు, లక్ష్మీనర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.



# నేడు హాలియాలో చిరంజీవి సినిమా షూటింగ్


**వజ్రతేజ రైస్‌మిల్‌లో షూటింగ్‌కు ఏర్పాట్లు**



**హాలియా, ప్రభాతవార్త, ఫిబ్రవరి 23:**

హాలియాలోని వజ్రతేజ రైస్‌కస్టర్ ప్రైవేటు లిమిటెడ్‌లో చిరంజీవి నటించున్న విశ్వాంమాంబర సినిమా షూటింగ్ శనివారం ఉదయం నుంచి రాత్రి వరకు నిర్వహించడానికి చిత్ర యూనిట్ ఏర్పాట్లు చేశారు. ఇప్పటికే 3, 4 సార్లు చిత్ర యూనిట్ సభ్యులు వజ్రతేజ రైస్‌మిల్‌ను సందర్శించి షూటింగ్ సన్నివేశాలపై యాజమాన్యంతో అనుమతి తీసుకున్నారు. శనివారం ఉదయం యూ.వి. క్రియేషన్ బ్యానర్‌పై నిర్మించనున్న విశ్వాంమాంబర సినిమాకు సంబంధించి నటుడు మెగాస్టార్ చిరంజీవి, రాజారవీంద్ర, హర్షవర్ధన్, వెన్నెల కిషోర్, చమ్మక్ చంద్ర, రోహన్, అకుల్, కుసం, ప్రత్యూషసింగంశెట్టి, నాగరాజు, రాహుల్‌పై సినిమా సన్నివేశాలను తీయనున్నారు. వజ్రతేజ రైస్‌మిల్‌లో 10 ధాన్యం లోడ్‌తో ఉన్న ట్రాక్టర్లపై మిల్లు ఆవరణలో సన్నివేశాలు తీయనున్నట్లు సమాచారం. మెగాస్టార్ చిరంజీవి షూటింగ్ నేపథ్యంలో అభిమానులు పెద్ద ఎత్తున వచ్చే అవకాశం ఉండడంతో ఇప్పటికే మిర్యాలగూడ డీఎస్పీ రామచంద్రరాజు, హాలియా సీఐ రాఘవరావు భద్రత ఏర్పాట్లపై సమీక్షించారు. ఉదయం 9 గంటల నుంచి రాత్రి వరకు సినిమా షూటింగ్ నిర్వహించనున్నారు.

# బీఎస్సీ నర్సింగ్ విద్యార్థులకు శుభవార్త !


GOVERNMENT OF TELANGANA
HEALTH, MEDICAL & FAMILY WELFARE (C1) DEPARTMENT

1. Attention is invited to the reference cited.

2. Registrar, KNRUHS is hereby permitted to take up the unfilled admissions into the B.Sc. Nursing Course in both Convener and Management Quotas for the academic year 2023-24 on the same lines of academic years 2022-23 i.e. admission into B.Sc. Nursing course shall be based on the merit list of 10+2 or the entrance examination whichever is feasible for the University since the students are not fully aware of the applicability of NEET/EAMCET for B.Sc.Nursing admissions.

3. Therefore she is requested to take necessary action accordingly.

Dr.CHRISTINA Z.CHONGTHU
SECRETARY TO GOVERNMENT

To,
Registrar, KNRUHS, Warangal
Copy to,
P.S to Hon'ble Minister (HM&FW)
P.S to Secretary (HM&FW)

// FORWARDED :: BY ORDER //

SECTION OFFICER

**నల్లగొండ,ప్రభాతవార్త :**

బీఎస్సీ నర్సింగ్ కోర్సు చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు నూతన కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం చెవులు మారుమ్రోగేలా తీపి కబురు చెప్పింది. విద్యార్థుల మొర విన్న ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది. వివరాలలోకి వెళితే .. తెలంగాణ రాష్ట్రంలో సుమారు 102 నర్సింగ్ కళాశాలలో 6500 మంది విద్యార్థులు కేఎన్‌ఆర్ హెల్త్ యూనివర్సిటీ వరంగల్ పరిధిలో నర్సింగ్ విద్యను అభ్యసిస్తున్నారు. ఈ సంవత్సరం కెఎన్‌ఆర్ హెల్త్ యూనివర్సిటీ వరంగల్ నిబంధనలు మార్చుట వలన 2వేలు సీట్లు భర్తీ కాలేదు. ఇండియన్ నర్సింగ్ కౌన్సిల్ న్యూఢిల్లీ 06 నవంబర్ 2023న బీఎస్‌సీ నర్సింగ్ ప్రవేశ నిబంధనలు సడలించి విద్యార్థుల సంక్షేమం కొరకు ఎంసెట్/ నీట్ పరీక్షలకు హాజరైన విద్యార్థులకు ప్రవేశం కల్పించారు. దీని ద్వారా భర్తీ కానీ సీట్లను నింపమని ఆదేశాలు జారీ చేశారు. కానీ కెఎన్‌ఆర్ హెల్త్ యూనివర్సిటీ వరంగల్ పై మార్గదర్శకాలను పాటించలేదు. కన్వీనర్ క్యాటగిరీ వారికి ఎంసెట్ అర్హతను, మేనేజ్మెంట్ క్యాటగిరీ వారికి నీట్ అర్హత ఉన్నవారికే ప్రవేశం కల్పిస్తూ ఇండియన్ నర్సింగ్ కౌన్సిల్ ఆదేశాలను మార్చారు. తెలంగాణలో ఎక్కువ మంది విద్యార్థులు నర్సింగ్ కోర్స్‌లో చేరేవారే. వీరు గ్రామీణ ప్రాంతం, బలహీన వర్గాలకు చెందినవారు. నీట్ అర్హత కలిగిన విద్యార్థులు అందుబాటులో లేనందున సీట్లు భర్తీ కాలేదు. తెలంగాణ విద్యార్థులు ఆరోగ్య శాఖ మంత్రిని జోక్యం చేసుకొని న్యాయం చేయాలని అభ్యర్థించగా వారు నేడు పై ఆదేశాలను సడలిస్తూ భర్తీ కానీ బీఎస్‌సీ నర్సింగ్ సీట్లను కన్వీనర్ క్యాటగిరీ/మేనేజ్మెంట్ క్యాటగిరీ సీట్ల ప్రవేశంకు ఒకే రకమైన విధానమును కల్పిస్తూ, ఎసెంట్/నీట్ పరీక్షను రాసిన వారికి, అదేవిధంగా పూర్వపు విధానం ప్రకారం ఇంటర్మీడియట్ మార్కుల ఆధారంగా ప్రవేశ అర్హత కల్పిస్తూ శుక్రవారం ఆదేశాలు జారీ చేశారు. రిజిస్ట్రార్ కెఎన్‌ఆర్ హెల్త్ యూనివర్సిటీ ఈ నిబంధనల ప్రకారం బీఎస్‌సీ నర్సింగ్ ప్రవేశాలు చేయాలని తెలిపారు. ఆరోగ్య శాఖ మంత్రి దామోదరం రాజా నర్సింహా చొరవతో పేద విద్యార్థుల మీద దయ హృదయం వలన ఈ ఆదేశాలను ప్రభుత్వం జారీ చేయడం హర్షించదగ్గ అంశం. ఈ చర్య వలన రాష్ట్రంలోని పేద, గ్రామీణ, బలహీన వర్గ ప్రాంతీయ దాదాపు 2వేల మంది విద్యార్థులకు న్యాయం జరిగిందని, ఒక విద్య సంవత్సరం కోల్పోకుండా కాపాడిందని తెలియజేస్తూ ఆరోగ్యశాఖ మంత్రికి ధన్యవాదాలు తెలిపారు.

**వార్త కథనాలకు ప్రభుత్వ స్పందన**

**ఎట్టకేలకు కొలిక్కివచ్చిన నర్సింగ్ విద్యార్థుల సీట్ల భర్తీ**

**భర్తీల నిబంధనలను సడలించిన రాష్ట్ర ప్రభుత్వం**

**ఊపిరి పీల్చుకున్న 2వేల మంది నర్సింగ్ విద్యార్థులు**

**గ్రామీణ, ప్రాంతీయ, పేద విద్యార్థులకు ప్రభుత్వ సహకారం**

**రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రికి విద్యార్థుల ధన్యవాదాల వెల్లువ**

# మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి హద్దులుమీరి మాట్లాడుతున్నారు

**సిఎం రేవంత్‌రెడ్డి హామీలు మరిచి ,విమర్శలకు పరిమితం అయ్యారు**

**బిజెపి జాతీయ నాయకులు మురళీధర్ రావు,కామారెడ్డి ఎమ్మెల్యే కాటంపల్లి**

**చండూరు,23ఫిబ్రవరి,ప్రభాతవార్త:**

కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి హద్దులు దాటి మాట్లాడుతున్నారని బిజెపి జాతీయ నాయకుడు, మధ్యప్రదేశ్ ఇన్చార్జ్ మురళీధర్ రావు అన్నారు. విజయ సంకల్ప యాత్రలో భాగంగా శుక్రవారం చండూరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.అహంకార పూరితంగా మాట్లాడితే సహించేది లేదని అన్నారు. బిజెపి ప్రపంచ స్థాయిలో పెద్ద పార్టీ అన్నారు.రెండోసారి 303 ఎంపి స్థానాలు గెలిచి రెండవ సారి బిజెపి అధికారంలోకి వచ్చిందన్నారు.రెడ్డి బ్రదర్స్ సాగునీటి ప్రజెక్టులు అభివృద్ధిపై దృష్టి పెడితే మంచిదని హితవు పలికారు. ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి నియోజకవర్గంలోని సమస్యలను పరిష్కారానికి, చేతివృత్తులను కాపాడుకోవడం వంటివాటిపై దృష్టి సారించాలన్నారు. కామారెడ్డి ఎమ్మెల్యే కాటంపల్లి వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ సిఎం రేవంత్‌రెడ్డి విమర్శలతో కాలంగడుపుతూ,ఆరు గ్యారెంటీల అమలును విస్మరిస్తున్నారని అన్నారు.ఉమ్మడి ఉమ్మడి నల్లగొండ జిల్లాలో రాబోయే ఎంపి ఎలక్షన్‌లో 14 స్థానాలలో గెలుస్తున్నామని ధీమా వ్యక్తం చేశారు.1717 గెలవాలని అన్నారు.ఆర్టీసి ఆస్తులను లీజుకు ఇస్తే సహించేది లేదన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ జి.మోహన్‌రెడ్డి,మాజి ఎంపి బూర నర్సయ్యగౌడ్, జిల్లా అధ్యక్షుడు వర్షిత్‌రెడ్డి,దూడల భిక్షం,దోనూరి వీరారెడ్డి, ఎర్రెడ్ల శ్రీనివాస్‌రెడ్డి,గుండగోని భరత్,జిల్లా ఉపాధ్యక్షుడు కోమటి వీరేశం,యువ మోర్చా నాయకులు సోమ నరసింహ, పిన్నింటి నరేందర్‌రెడ్డి, భూతరాజు శ్రీహరి,మండల అధ్యక్ష కార్యదర్శులు కాసాల జనార్ధన్‌రెడ్డి, నకిరేకంటి లింగస్వామిగౌడ్, ముదిగొండ ఆంజనేయులు, పందుల సత్యంగౌడ్,తడకమల్ల శ్రీధర్,బొబ్బల మనోహర్‌రెడ్డి,బోడ ఆంజనేయులు,రావిరాల శ్రీను, చిలుకూరి అశోక్, తిరందాసు శ్రీను, మాదగోని నాగార్జున,కర్నాటి శ్రీను,నరేష్,తదితరులు పాల్గొన్నారు.

# లక్షలాది మంది భక్తులకు అసౌకర్యాలు జరగకుండా చూడాలి

**కలెక్టర్ వెంకటరావు, ఎస్పీ రాహుల్ హెగ్డే**

**మేళ్లచెరువు ఫి బ్రవరి 23 ప్రభాతవార్త**

స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయప్రాంగణంలో శుక్రవారం జరిగిన మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల తిరునాళ్ల జాతర ఏర్పాట్ల సమీక్ష సదస్సులో జిల్లా కలెక్టర్ వెంకటరావు, ఎస్పీ రాహుల్ హెగ్డే మాట్లాడుతూ మార్చి 8నుంచి 5 రోజుల తిరునాళ్ల జాతరలో పాల్గొనే లక్షలాది మంది భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు జరగకుండా చూడాలని అన్నారు. భక్తులందరికీ సరిపడా నీటి సరఫరా, త్రాగునీరు, పరిశుభ్రత, మల, మూత్రశాలలు, శానిటేషన్, విద్యుత్, వైద్యం, ఆర్టీసి, పోలీస్ బందోబస్త్, ఫైరింజన్లు, ఎక్సైజ్, లైటింగ్‌ప్రభలు, సాంస్కృతిక కార్యక్రమాలు, ఉమ్మడి రాష్ట్ర స్థాయి ఎడ్లపందేలు, ఆటల పోటీలు, భక్తులందరికీ శ్రీస్వయంభు శివలింగ దర్శనం ఏర్పాట్లు, క్యూలైన్లు, శివపార్వతుల కళ్యాణ మహోత్సవ ఏర్పాట్లు, 6 చోట్ల వాహనముల పార్కింగ్‌లు, లైటింగ్, సిసి కెమెరాల ఏర్పాట్లు, పోలీస్ కంట్రోల్ రూం, అన్నప్రసాదములు, తీర్థ ప్రసాదములు, ఇంకా వివిధ ఏర్పాట్ల గురించి, సౌకర్యాల గురించి మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మంజూరు చేయించిన రూ.కోటి నిధుల సద్వినియోగం గురించి, ఇంకా అనేక విషయాల గురించి చర్చించి తగిన సలహాలు, సూచనలు ఇచ్చారు. స్వయ ంభు శివపార్వతులను దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో దేవాదాయశాఖ అసిస్టెంట్ కమీషనర్ మహేంద్రకుమార్, గుజ్జుల కొండారెడ్డి, ఆర్డీవో జగదీశ్వరరెడ్డి, డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి, ఎక్సైజ్ ఎస్పీ లక్ష్మణ్‌నాయక్, సిఐ రజితారెడ్డి, ఎస్‌ఐ పరమేష్, ఎంపిపి కొట్టె పద్మసైదేశ్వరరావు, జడ్‌పిటిసి వాగిరెడ్డి పద్మగోవిందరెడ్డి, చైర్మన్ వాగిరెడ్డి శంభిరెడ్డి, కాకునూరు భాస్కర్‌రెడ్డి, నాగేంద్రబాబు, కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, పెద్ద సంఖ్యలో అధికారులు, ప్రజాప్రతినిధులు, తిరునాళ్ల జాతర కమిటిల సభ్యులు, గ్రామపెద్దలు, భక్తులు పాల్గొన్నారు.



# రసాయన శాస్త్రంలో జాతీయ కాన్ఫరెన్స్



**నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త**

మహాత్మా గాంధి విశ్వవిద్యాలయం రసాయన శాస్త్ర విభాగం మరియు ప్రముఖ ఫార్మా కంపెనీ ఎంఎస్ఎన్ లేబరేటరీ సంయుక్త ఆధ్వర్యంలో రసాయన శాస్త్రంలో నవీన రీతులు మరియు సవాళ్ళు అనే అంశంపై జాతీయ కాన్ఫరెన్స్ నిర్వహించనున్నట్లు చైర్ పర్సన్ ఆచార్య వసంత తెలియజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తలుగా ఉపకులపతి ఆచార్య గోపాల్ రెడ్డి, ఆచార్య గోపాల్ రెడ్డి, విట్టల్ , ఉస్మానియా విశ్వవిద్యాలయం మరియు డా॥చంద్రశేఖర్ తెలంగాణ విశ్వవిద్యాలయం వారు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించనున్నారని ఉపకులపతి ఆచార్య గోపాల్ రెడ్డి తెలిపారు.ఆయా రంగాలలో అధునాతన పద్ధతులను ఒకరికొకరు ఆకళింపు చేసుకుని నూతన పరిశోధనలకు పూనుకోవాలని సూచించారు.

